## మాజీ ఎమ్మెల్యేను సన్మానించిన హమాలి యూనియన్



**సదాశివపేట, ఆగస్టు 23, ప్రభాత వార్త:** సంగారెడ్డి శాసన సభ స్థానం నుంచి వచ్చే శాసన సభ ఎన్నికలను పురస్కరించుకుని బిఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రకటించడం ఆనందంగా ఉందని తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, సివిల్ సప్లై హామాలి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె బాబూ మియా ఆన్నారు. బుధవారం బాబు మియా ఆధ్వర్యంలో స్థానిక పౌరసరఫరాల గోదాం సిబ్బంది ఎస్‌కె ఖుర్షీద్, వెంకటేశం, పాశమియా, ఏసు రత్నం, జౌసద్, పాషా, గోపాల్, ఫెర్ఫోద్దిన్, వహీద్, మహమ్మద్ ఘనంగా సత్కరించారు.


మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## మండలంలో డీఈఓ ఆకస్మిక పర్యటన

**కొహెడ, అగస్టు 23, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని అరెపల్లి, చంద్రనాయక్ తండా, న్యూ నగరెకొమ్ముల, ఓల్డ్ నకిరేకొమ్ముల, కోహెడ, కూరెళ్ల ప్రాథమిక పాఠశాలలను పరివేద ప్రాథమికోన్నత పాఠశాల, మైసంపల్లి, శ్రీరాముపల్లి, చంచల్‌చెరువుపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు వివరాలను, విద్యార్థుల ప్రగతిని, మధ్యాహ్నభోజన పథకం అమలు తీరును పరిశీలించారు. అలాగే మన ఊరు మన బడి పథకం పనులు పరిశీలించి పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. చదువులో వెనకబడి ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులపై ఇప్పటి నుంచే ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అన్ని పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణతతో పాటు 10 జీపీఏ సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

## మొక్కలు నాటడానికి అధికారులు తగు ఏర్పాట్లు చేసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు ఈనెల 26న కోటి మొక్కలు నాటే కార్యక్రమానికి జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం అన్ని మండలాల ఎంపిడిఓ, ఎంపిఓ, ఎపిఓ, ఉద్యాన వన శాఖ, పంచాయతీరాజ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో అమె పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ ముగింపు వేడుకలను పురస్కరించుకొని ఈనెల 26న రాష్ట్ర వ్యాప్తంగ ఒకే రోజ కోటి మొక్కలు నాటాలని ప్రభుత్వం నిర్ణయించదని ఈ మేరకు జిల్లాలో 4లక్షల 72 వేల టార్గెట్ నిర్దేశించారని తెలిపారు. జిల్లాలో ప్రతి గ్రామ పంచాయతీకి 860 మొక్కలు నాటే లక్ష్యంతో ఎంపిక చేసిన ప్రాంతాల్లో గుంతలు తవ్వించి మొక్కలు అవసరమైన ఇతర సామాగ్రిని సిద్ధం చేయాలన్నారు. అలాగే మండల ఎంపిపి, జడ్పీటిసి, నియోజకవర్గ కేంద్రాల్లో మంత్రి, ఎమ్మెల్యేల సమక్షంలో కార్యక్రమాన్ని చేపట్టడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని 26న ఉదయం 10 గంటలకు పెద్ద ఎత్తున ప్రారంభించి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ కలిసి జిల్లాకు ఇచ్చిన లక్ష్యాన్ని విజయవంతం చేయాలన్నారు. వచ్చే వారంలోపు 90 శాతం మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నిర్మాణ దశలో ఉన్న గ్రామ పంచాయతీలను త్వరగా పూర్తి చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న భవనాలను సెప్టెంబర్ 2వ వారంలోపు ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో హెల్త్ సబ్ సెంటర్లు కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డిఆర్డీఏ పిడి చంద్రమోహన్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్, డీపీఓ దేవకీదేవి, డిహెచ్ఓ సునీత, వైద్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచం మెచ్చిన నాయకుడు నరేంద్ర మోదీ

**కేంద్ర మంత్రి భాను ప్రతాప్‌సింగ్ వర్మ**

**రామచంద్రాపురం, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడిని ప్రపంచం మెచ్చుకుంటోందని కేంద్ర మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భాను ప్రతాప్ సింగ్ వర్మ పేర్కొన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రాపురంలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి గోదావరి అంజిరెడ్డి ఆహ్వానం మేరకు గోదావరి ఇంటికి చేరుకుని అల్పహారం స్వీకరించి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కేంద్ర సహాయం మంత్రి మాట్లాడుతూ ప్రపంచం మెచ్చే విధంగా నరేంద్ర మోడి పాలన కొనసాగుతోందని ఆనందం వ్యక్తం చేశారు. ఆగస్టు 15న కేంద్ర ప్రభుత్వ కొత్త పథకాన్ని అమలు చేస్తోందని ఇందులో విశ్వకర్మ పథకం ద్వార భారత దేశంలోని ఆయా చేతి వృత్తి కార్మికులకు, వారి వ్యాపార అభివృద్ధికి 3 లక్షల రూపాయలను వడ్డీ లేకుండా రుణం అందించనుందన్నారు. మహిళలకు ఉద్యోగిని పథకం ద్వార వడ్డి లేని రుణాలను అందించనుందని, రైతులకు 50 శాతం సబ్సిడీపై ట్రాక్టర్లు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు డాక్టర్ సి అంజిరెడ్డి, రామచంద్రాపురం, భారతీ నగర్ డివిజన్ అధ్యక్షులు నర్సింగ్‌గౌడ్, మన్నె శ్రీకాంత్, బొల్లారం మున్సిపాలిటీ అధ్యక్షులు ఆనంద్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్, నాయకులు సాయికిరణ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, వెంకటేష్, సాయి కృష్ణ, బిజేవైఎం అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు పూర్ణిమ, మాజీ అధ్యక్షులు బసవమ్మ, భారతీ నగర్ ఉపాధ్యక్షురాలు గీత, మాజీ అధ్యక్షురాలు సంధ్యారెడ్డి, నాయకులు లక్ష్మణ్ గౌడ్, రజిని, ఉమా, పద్మ, లక్ష్మి, శరత్, ప్రభాకర్ చారి, శ్రీనివాస్, భూపాల్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, కటిక శ్రీను, నవీన్‌రెడ్డి, రమేష్ గుప్తా, జగన్‌గౌడ్, పంటరెడ్డి, జయపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## ధర్నాకు వెలుతున్న బిజెపి నాయకుల అరెస్టు




బిజెపి నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

**జహీరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** గతంలో ప్రభుత్వం చేసిన హామీలను అమలు చేయాలని నిలదీసేందుకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించుందుకు వెళుతున్న తమను అక్రమంగా అరెస్టులు చేయించడం ఏమిటని భారతీయ జనతా పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించేందుకు వెళుతున్న బిజెపి నాయకులు ముందస్తుగా అరెస్టు చేయడం తగదని నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్ర రాజనర్సింహా, జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబార్ జగన్నాథ్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధీర్ బండారి, నాయకులు మల్లికార్జున్, విజేందర్‌రెడ్డి, ప్రశాంత్‌పాటిల్, సురేష్ పూరి, జగన్నాథం, పాలింకర్ సంతోష్, శ్రీనివాస్‌గౌడ్, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, సోమ అనీల్, నరేష్ పాటిల్, మునగాల మోహన్, బండి వెంకట్, బసవరాజ్‌స్వామి తదితరులు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

# గులాబీ కోటలో ఖరారైన బిఆర్ఎస్ అభ్యర్థులు

**- టికెట్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి గాంధీభవన్‌కు తరలివెళ్తున్న ఆశావహులు**
**రేపటితో ముగియనున్న దరఖాస్తుల గడువు**
**దుబ్బాక మినహాయించి టికెట్ వేటలో బిజెపి నాయకులు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అధికార బిఆర్ఎస్ పార్టీ అధినేత, సిఎం కెసిఆర్ రాబోయే ఎన్నికల కోసం అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయలనుకునే వారు ఈనెల 25లోపు గాంధీ భవన్‌లో టికెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని టిపిసిసి అధిష్టానం గడువు విధించగా టికెట్‌ను అశిస్తూ గాంధీ భవన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి తరలివెళ్తున్నారు. జిల్లాలో బిఆర్ఎస్ నుంచి రాష్ట్రాన్ని శ్వాసిస్తున్న గజ్వేల్‌లో సిఎం కెసిఆర్, అభివృద్ధిలో సిద్దిపేటను దేశానికి, రాష్ట్రానికి అదర్శంగా నిలుపుతున్న మంత్రి తన్నీరు హరీష్‌రావులు తిరిగి బరిలోకి దిగుతుం డడంతో రాష్ట్ర రాజకీయాల్లోనే ప్రత్యేక ఉంది. టిఆర్ఎస్ అవిర్భావం నుంచి సిద్దిపేట గులాబీకి కంచుకోటగా నిలుస్తు వస్తుండగా రాష్ట్ర ఏర్పాటు తర్వాత గజ్వేల్ లో బిఆర్ఎస్ అధినేత సిఎం కెసిఆర్ బరిలోకి దిగుతుండడంతో ఇతర పార్టీలకు స్థానం లేకుండా పోతుంది. హుస్నాబాద్‌లో సైతం గత దశాబ్ధ కాలంగా బిఆర్ఎస్‌కు తిరుగులేకుండ పోతుంది. దుబ్బాకలో బిఆర్ఎస్‌కు గట్టి పట్టు ఉన్న అక్కడి ప్రజలు మాత్రం విలక్షణమైన తీర్పునిస్తు వస్తున్నారు. 2009లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టగా ఎమ్మెల్యే రామలింగారెడ్డి మరణంతో 2020లో జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపికి పట్టం కట్టారు. ఈ క్రమంలో ఈ సారి బిఆర్ఎస్ అభ్యర్థులకు గట్టి పోటీ నిచ్చే బలమైన అభ్యర్థులను బరిలోకి దింపడానికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.

**గాంధీభవన్‌లో దరఖాస్తులు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు**

జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ నియోజకవర్గాలో కాంగ్రెస్ పార్టీ పక్షణ టికెట్‌ను అశిస్తూ అశావహులు గాంధీ భవన్‌కు తమ తమ అనుచరులతో తరలివెళ్లి దరఖాస్తులు చేసుకుంటున్నారు. సిద్దిపేట నుంచి టిపిసిసి సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దరిపల్లి చంద్రం, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ, డీసీసీ బీసీ సెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, ఎస్సీ సెల్ నాయకులు బొమ్మల యాదగిరి, గాడిపల్లి రఘునందన్‌రెడ్డిలు ఇప్పటికే టికెట్ కోసం గాంధీభవన్‌లో దరఖాస్తులు చేసుకున్నారు. అలాగే గూడూరి శ్రీనివాస్(ఎస్టీడి), తాడూరి శ్రీనివాస్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)లు సైతం పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. కొద్ది గొప్ప పట్టున్న దుబ్బాకలో అశావహులు టికెట్‌ను అశిస్తూ దరఖాస్తులు చేసుకుంటున్నారు. నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, కత్తి కార్తీక, గాడిపల్లి రఘునందన్‌రెడ్డి దరఖాస్తు చేసుకోగా మరో సీనియర్ రాష్ట్ర నాయకులు పన్యాల శ్రావణ్‌కుమార్‌రెడ్డి దరఖాస్తు చేసుకుంటారని తెలుస్తుంది.



గాంధీభవన్‌లో టికెట్ కోసం దరఖాస్తు చేసుకుంటున్న దరిపల్లి చంద్రం



గాంధీభవన్‌లో టికెట్ కోసం దరఖాస్తు చేసుకుంటున్న డాక్టర్ సూర్యచంద్రవర్మ

గజ్వేల్‌లో డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, జశ్వంత్‌రెడ్డిలు టికెట్ కోసం దరఖాస్తులు చేసుకున్నారు. హుస్నాబాద్ నుంచి మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకుంటారని తెలుస్తుంది. మొత్తం మీద గులాబీ కంచుకోటలో ఈ సారి కాంగ్రెస్ నుంచి పోటీ చేయడానికి అశావహులు టికెట్‌ను అశిస్తూ దరఖాస్తూ చేసుకోవడానికి గాంధీ భవన్‌కు తరలివెళ్తున్నారు. కాగా దుబ్బాక నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా రఘునందన్‌రావు ఖరారు కాగా సిద్దిపేట నుంచి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, నాయిని నరోత్తంరెడ్డి, సొప్పదండి విద్యాసాగర్‌లు టికెట్‌ను అశిస్తున్నారు. హుస్నాబాద్ నుంచి శ్రీరాం చక్రవర్తి, సురేందర్‌రెడ్డి, గజ్వేల్ నుంచి శ్రీనివాస్, గురువారెడ్డి, అకుల విజయలు టికెట్‌ను అశిస్తున్నారు. కాగా హుస్నాబాద్‌లో సీపీఐ అభ్యర్థిగా చాడ వెంకటరెడ్డి బరిలోకి దిగనున్నట్లు తెలుస్తుంది.

## మంత్రి హరీష్‌రావుకు మైనంపల్లి క్షమాపణ చెప్పాలి

**పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్‌రావు**

**కొహెడ, అగస్టు 23, ప్రభాతవార్త :** రాష్ట్ర అర్థిక, అరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుపై అనుచిత వ్యాఖ్యాలు చేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు వెంటనే భేషరతుగా క్షమాపణ చెప్పాలని పిఎసిఎస్ చైర్మన్ పెర్యాల దేవేందర్‌రావు డిమాండ్ చేశారు. బుధవారం అయన మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావుకు క్షమాపణ చెప్పనియెడల బిఆర్ఎస్ శ్రేణులు, హరీష్‌రావు అభిమానులు మైనంపల్లిని రోడ్ల మీద తిరగనివ్వరని హెచ్చరించారు. త్యాగల చరిత్ర కలిగిన మంత్రి హరీష్‌రావును విమర్శించే కనీస నైతిక హక్కు మైనంపల్లికి లేదన్నారు. మైనంపల్లి పద్ధతి మార్చుకోకపోతే ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## ప్లాస్టిక్‌ను నిషేధించడంలో విద్యార్థులు సైతం భాగస్వాములు కావాలి

**పొన్నాల జడ్పీ పాఠశాలలో స్టీల్ బ్యాంకు ప్రారంభం**

**సిద్దిపేట రూరల్, అగస్టు 23, ప్రభాతవార్త :**

సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల ఉన్నత పాఠశాలలో స్టీల్ బ్యాంక్‌ను ఏర్పాటు చేశారు. బిఆర్ఎస్ నాయకులు తన్నీరు శ్రీనివాస్ అధ్వర్యంలో వార్డు సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, కనకయ్య, నరసింహులు అర్థిక సహకారంతో స్టీల్ ప్లేట్లు మరో వార్డు సభ్యులు సంపత్ అర్థిక సహకారంతో స్టీల్ గ్లాసులు అందించారు. జిల్లాలోనే పొన్నాల ఉన్నత పాఠశాలలో మొదటి సారిగా స్టీల్ బ్యాంక్‌ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, బిఆర్ఎస్ నాయకులు తన్నీరు శ్రీనివాస్ అన్నారు. టిఎస్‌పిఆర్‌టియు జిల్లా గౌరవాధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్లాస్టిక్ వస్తువులను వినియోగించొద్దన్నారు. ప్లాస్టిక్‌ను నిషేధించడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు. ప్లాస్టిక్‌ను వినియోగిస్తే దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు తప్పవన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పర్యావరణాన్ని కాపాడుదామన్నారు. కత్తుల బాపురెడ్డి, ఉపాధ్యాయులు నవీన్‌కుమార్, సునంద, ప్రభావతి, విజయ, అటెండర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన యంజి రాములు

**-ఖండువా కప్పి స్వాగతించిన రాష్ట్ర ఇంచార్జి**



ఎంజి రాములును పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మాణిక్‌రావు తాకిరే

**జహీరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ఎంఆర్ఎఫ్ కార్మిక సంఘం అధ్యక్షులు యంజి రాములు బిఆర్ఎస్ నేత అనంత నవీన్‌కుమార్‌తో కలిసి బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైద్రాబాద్‌లోని గాంధీ భవన్‌కు జహీరాబాద్ నుంచి యంజి రాములు తన అనుచరులతో పెద్ద ఎత్తున వాహనాలలో హైద్రాబాద్‌కు తరలివెళ్లి పార్టీలో చేరారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన యంజి రాములును పార్టీ రాష్ట్ర ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఇదిలా ఉండగా వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చంద్రశేఖర్‌సైతం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపిపి అధ్యక్షులు ఎన్ గిరిధర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# రెవెన్యూ డివిజన్ ప్రకటించిన సిఎంకు ధన్యవాదాలు

**మున్సిపాలిటీలీకి నిధుల మంజూరి పట్ల హర్షం**
**మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్**

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 23, ప్రభాతవార్త :** ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయినటువంటి రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని, ఈప్రాంత ప్రజలు కేసీఆర్‌కు రుణపడి ఉంటారని రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ అన్నారు. బుధవారం నాడు మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రగది శంఖారావం బహిరంగ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ మెదక్ జిల్లాకు వరాల జల్లు కురిపించారన్నారు. దాంతో పాటు రామాయంపేట ప్రాంతానికి ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రెవెన్యూడివిజన్ ఏర్పాటు ప్రకటన చేసి, రెండు రోజుల్లో ఏకంగా జీవో పంపిస్తామని తీపికబురు చెప్పారన్నారు. ఇక్కడి ప్రాంత ప్రజల కోరిక మేరకు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సహకరించిన జిల్లా ఇంచార్జి మంత్రి హరీష్‌రావు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు. అంతే కాకుండా రామాయంపేటలో ప్రభుత్వ డిగ్రీకళాశాల మంజూరు చేయడం కూడా ఎంతో ఆనందించదగిందన్నారు. అలాగే రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.25 కోట్లు మంజూరు చేసినందుకు గాను ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇట్టి నిధులతో రామాయంపేట మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. రెవెన్యూ డివిజన్ ఇచ్చింది ముఖ్యమంత్రి కేసీఆర్...తెచ్చింది ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అని అన్నారు. రానున్న ఎన్నికలలో పద్మాదేవేందర్‌రెడ్డిని మరోమారు గెలిపించి కేసీఆర్‌కు రామాయంపేట పక్షాన కానుక ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. మెదక్ బహిరంగ సభావేదికపైనే ఉన్న జితేందర్‌గౌడ్ రామాయంపేట రెవెన్యూ డివిజన్ ప్రకటన ముఖ్యమంత్రి నోట వెలువడగానే ఒక్కసారిగా ఆనందంతో ఎగిరిగంతేసినంత పనిచేశారు. తన కరతాలధ్వనులతో ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. సభావేదికపై జితేందర్‌గౌడ్‌తో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సరాఫ్ యాదగిరి, పీఏసిఎస్ చైర్మెన్ బాదె చంద్రం, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజులు ఉన్నారు.



ముఖ్యమంత్రికి దన్యవాదాలు తెలుపుతున్న వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి

## విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి**

**సిద్దిపేట రూరల్, అగస్టు 23, ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతుందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో విద్యారంగంలో ఇచ్చిన హామీలను అమలు చేయని కెసిఆర్‌ను గద్దె దింపుతామన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తూ నిర్వీర్యం చేస్తుందన్నారు. గత 9 యేండ్లుగా విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. 3 యేండ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తున్న సిఎం కెసిఆర్‌కు ఎన్నికల్లో గుణపాఠం తప్పదన్నారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, రాష్ట్ర నాయకులు నునవత్ శ్రీనివాస్, అకారపు శ్రావణ్, బాణోత్ నవీన్ తదితరులు ఉన్నారు.



ఎస్‌బిఐ మేనేజర్‌తో చర్చిస్తున్న రైతు సంఘం నాయకులు

## ఓటరు నమోదును వేగవతం చేయాలి

**-ఆర్‌డిఓ వెంకటేశ్ ఆదేశం**




ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తున్న ఆర్‌డిఓ వెంకటేష్

**మనూర్/నారాయణఖేడ్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, ఓటరు సంఖ్యను పెంచేందుకు తమ వంతు కృషి సల్పాలని నారాయణఖేడ్ ఆర్‌డిఓ వెంకటేశ్ సూచించారు. బుధవారం నారాయణఖేడ్ పట్టణంలోని జూకల కన్వెన్షన్ హాల్‌లో నారాయణఖేడ్, మనూర్ మండలాల బూత్ లెవల్ అధికారులు, సూపర్‌వైజర్లతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్‌డిఓ మాట్లాడుతూ ఈ నెల 21వ తారీఖు నుంచి ప్రారంభమైన ఓటరు నమోదు సెప్టెంబర్ 19వ తేదీ వరకు సెకండ్ స్పెషల్ సమ్మరీ రివిజన్ నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, ఓటు హక్కు కోసం ఫారం 6ను ఆన్‌లైన్ ద్వార లేదా సంబందిత బిఎల్‌ఓకి కాని, తహసీల్దార్ కార్యాలయంలో కాని అందించాలని సూచించారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ డిప్యూటీ తహసీల్దార్ అందీష్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ రాజు, నారాయణఖేడ్, మనూర్ మండలాల ఎంపిడిఓలు వెంకట్‌రెడ్డి, శర్జిలోద్దిన్, గిర్దవార్‌లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రుణాలను అందించి రైతులను ఆదుకోవాలి

**-ఎస్‌బిఐ మేనేజర్‌తో రైతు సంఘం నాయకులు**

**సదాశివపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:** పంటల సాగుకు ధరఖాస్తులు చేసుకున్న రైతులకు సకాలంలో పంట రుణాలను అందించి ఆదుకోవాలని రైతు రక్షణ సమితి, మంజీరా రైతు సంఘం నాయకులు నిజంపూర్ ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్‌కు సూచించారు. బుధవారం బ్యాంక్‌కు చేరుకున్న రైతు సంఘం నాయకులు బ్యాంక్ మేనేజర్‌కు రుణాలు అందక రైతులు పడుతున్న పాట్లను మేనేజర్ దృష్టికి తెచ్చారు. బ్యాంక్ పరిధిలోని పొట్టిపల్లి, కొల్కూర్, మాచడ్‌పల్లి గ్రామాల రైతులు పంట రుణాల కొరకు ధరఖాస్తులు చేసుకున్నారని గుర్తు చేశారు. బ్యాంకులు సకాలంలో పంట రుణాలను అందించకపోవడంతో రైతులు ప్రయివేటుగా అప్పులు తెచ్చుకుని వడ్డీలు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. రైతులు ధరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రుణాలను అందించేందుకు చర్యలు తీసుకుంటామని బ్యాంక్ మేనేజర్ హామి చేసినట్లు రైతు సంఘం నాయకులు పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు రైతులకు బ్యాంకులు సకాలంలో రుణాలు అందించకుంటే బ్యాంక్ ముందు నిరసన కార్యక్రమం నిర్వహించాల్సి వస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు రాఘవేందర్‌రెడ్డి, మంజీరా రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పృథ్వీరాజ్, కొల్కూర్ సర్పంచ్ భూపాల్‌రెడ్డి, రైతులు ప్రతాప్‌రెడ్డి, జలీల్, గోపాల్‌రెడ్డ, మధు, రమేష్, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాలలను అణిచివేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**-ఎమ్మెల్యేను నిలదీసిన బిఆర్ఎస్ నేత ఢిల్లీ వసంత్**

జహీరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త: పార్టీలో పదవులు, దళిత బంధు పథకం మంజూరులో మాలలను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అణిచివేస్తున్నారని సామాజిక ఉద్యమ కారుడు, బిఆర్ఎస్ నేత ఢిల్లీ వసంత్ విచారం వ్యక్తం చేశారు. బుధవారం ఢిల్లీ వసంత్ మాట్లాడుతూ తనను కలిసేందుకు ఎమ్మెల్యే మాణిక్‌రావు తన కార్యాలయానికి చేరుకోగా మాలల అణిచివేతపై ఎమ్మెల్యేను నిలదీసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన అందరికి అందేలా చూడకుండా తన సామాజిక వర్గానికి చెందిన వారికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఇంత వరకు ఎమ్మెల్యే మాల సామాజిక వర్గానికి ఏం చేశారని ప్రశ్నించారు.

## దత్తగిరి ఆశ్రమాన్ని దర్శించుకున్న హుజూర్‌నగర్ ఎమ్మెల్యే దంపతులు



దత్తగిరి ఆశ్రమాన్ని దర్శించుకుంటున్న హుజూర్‌నగర్ ఎమ్మెల్యే దంపతులు

**ఝరాసంగం, ఆగస్టు 23, ప్రభాతవార్త:** మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతున్న దత్తగిరి ఆశ్రమాన్ని బుధవారం హుజూర్‌నగర్ శాసన సభ్యులు సైదిరెడ్డి తన ధర్మపత్నితో ఆశ్రమాన్ని దర్శించుకున్నారు. ఆశ్రమానికి చేరుకున్న ఎమ్మెల్యే దంతపులను ఆశ్రమ వేద పాఠశాల విద్యార్థులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి 1008 వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ (అప్పగారు) ఆశ్రమ చరిత్రను వివరించారు. ఆశ్రమంలోని జ్యోతిర్లింగాలను దర్శించుకుని రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన, మహానైవేద్యం, అన్నదాన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దంతపులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతులు డాక్టర్ సిద్దేశ్వర మహాస్వామి ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఆర్‌డిఓ వెంకరెడ్డి, బడంపేట్ శివమూర్తి స్వామి, రాజు పాటిల్ ఉన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించిన యునిసేఫ్

**కొండాపూర్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** బాలల సంరక్షణ, భద్రత లక్ష్యంగా విధులు నిర్వహించాలని ఐసిడిఎస్ సిడిపిఓ రేణుక అన్నారు. బుధవారం మండలంలోని చెర్ల గోపులారంలోని అంగన్‌వాడి కేంద్రాన్ని యూనిసెఫ్ బృంధం సందర్శించింది. ఈ సందర్భంగా సిడిపిఓ రేణుక మాట్లాడుతూ చిన్నారుల అభివృద్ధి, వారి మైలురాలి గురించి తల్లులకు పలు సూచనలు చేశారు. చిన్నారుల పెరుగుదల కోసం తీసుకోవాల్సిన పోషకాహారం, సంరక్షణ, భద్రత అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## కెసిఆర్ పథకాలు దేశంలోనే ఆదర్శం : మంత్రి తలసాని

కంటోన్మెంట్,ఆగస్టు 23 ప్రభాతవార్త: కులవృత్తి దారులకు చేయూత నందించా లనే ఉద్దేశంతో బీసీ బంధును ప్రవే శపెట్టి కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన 300 మంది లబ్ధిదారులకు లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చెక్కులను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ బీసీ బంధు పథకం నిరంతరం కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న ఈ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో బీసీ కార్పోరేషన్ జిల్లా అధికారి ఆశన్న, మారేడ్‌పల్లి తహశీల్దార్ పద్మ సుందరి, స్పెషల్ ఆఫీసర్ రాజేందర్, మాజీ కార్పోరేటర్లు ఆకులరూప, అత్తెల్లి అరుణ గౌడ్, బిఆర్ఎస్ నేతలు హరిక్రిష్ణ, బాల్‌రెడ్డి, అశోక్ యాదవ్, నరేందర్, నాగులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో అధికారులు వేగంగా పనిచేయాలి

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

బేగంపేట ఆగస్టు 23,ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో అధికా రులు వేగంగా స్పందించి పనిచేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు అన్నారు. బుధవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బేగంపేట డివిజన్‌లో 19వ రోజు పాదయాత్ర ను బేగంపేట కార్పోరేటర్ టి.మహేశ్వరి శ్రీహరితో కల్సి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్ల ప్రజలను పలుకరిస్తూ వారి సమస్యలు అడిగి తెల్సుకున్నారు. స్థానికులు ఆయన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను వెంటనే ఆయా శాఖల అధికారులను పిలిపించి వెంటనే పరిష్కరించారు.తాగునీరు తక్కువ సమయం రావడం వల్ల తాము తగినన్ని నీటిని పట్టుకోలేక పోతున్నామని మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా స్పందించిన ఆయన నీటి సరఫరా సమయం పెంచాలంటూ సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు మాతాజీ నగర్ బస్తీ వాసులు బొట్టుపెట్టి మంగళ హారతులు పట్టారు.ఈ పాదయాత్రలో కార్పోరేటర్ టి.మహేశ్వరి,బీ ఆర్ఎస్ నాయకులు టి.శ్రీహరి,డివిజన్ అధ్యక్షులు పొన్న బోయిన సురేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి నరేష్, పాటిగడ్డ గిరి, సి.సత్యనారాయణ,ఆరీఫ్,గోవింద్,కెంబాసారం సురేష్,ప్రవీణ్,బస్తీ వాసులు పాల్గొన్నారు.

## చిన్న పిల్లలకు మద్యం, గంజాయ్ అమ్ముతున్నారు

**తెలంగాణ మాదిగ, పరిరక్షణ సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బొర్రా సంపూర్ణ మాదిగ**



ప్రసంగిస్తున్న తెలంగాణ మాదిగ, పరిరక్షణ సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బొర్రా సంపూర్ణ మాదిగ

చిక్కడపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త: ప్రజల ప్రాణాలతో కల్తీ వ్యాపారం చేస్తూ, చిన్న పిల్లలకు మత్తు పదార్థాలను, మందు అమ్ముతున్న మద్యం షాపులపై వెంటనే కేసులు నమోదు చేయాలని తెలంగాణ మాదిగ, పరిరక్షణ సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బొర్రా సంపూర్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సమితి రాష్ట్ర మహిళా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ విధంగా మత్తు పదార్థాలను విక్రయిస్తున్న నగరంలోని మద్యం షాపులతో పాటు హైదరాబాద్ వైన్‌మార్ట్‌లను వెంటనే సీజ్ చేసి, నిర్వాహకులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కల్తీ మద్యం సేవించి చాలా కుటుంబాలు రోడ్డునపడ్డాయని, ప్రభుత్వం కల్తీమద్యం విక్రయిస్తున్న వైన్‌షాపులను సీజ్‌చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలన్నారు. రాష్ట్ర రాజధాని, నడిబొడ్డున ఉన్న ఫిలింనగర్‌లోని హైదరాబాద్‌లోని వైన్‌మార్ట్‌లో జోరుగా కల్తీమద్యం, చిన్న పిల్లలకు మద్యం, గంజాయ్ అమ్ముతున్నారని, ఇటువంటి మద్యంషాపులపై ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవాలని, తప్పుడు లీజ్ అగ్రిమెంట్‌లతో పర్మిట్ రూమ్‌లు నడుపుతున్నారన్నారు. ఈ సమావేశంలో సమితి గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి చిలుముల సరిత, చింతల భాగ్య, కార్యదర్శి గద్దం మంజుల, కోమల, మహిబు, అనిత, అరుణ, మాణిక్య, ఎలాంద్ర, సాయమ్మ, ధనలక్ష్మి, సుజాత, మహాంకాళి అరుణ, కొండపర్తి పుష్ప, దేవేంద్ర పాల్గొన్నారు.

## కెసిఆర్‌కు బిసిల శక్తి చూపించే సమయం ఆసన్నమైంది

**బిసిసంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ**



సమావేశంలో మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ

హైదరాబాద్, ఆగస్టు 23,ప్రభాతవార్త: బిసివ్యతిరేఖ వైఖరిని నరనరాల నింపుకున్న కెసిఆర్‌కు బిసిల శక్తిచూపించే సమయం ఆసన్న మైందని బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ అన్నారు. అధికారపార్టీ బిసిల మనోభావాలను అణిచివేసే విధంగా కేవలం 20శాతం సీట్లను కేటాయించి అవమాన పరచ డాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నా రు. బుధవారం విద్యానగర్‌లోని బిసిభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాము బిసిలకు 60సీట్లు ఇవ్వాలని కోరుతుంటే కేవలం 23సీట్లు ఇచ్చి బిసిలకు సీట్లు ఇచ్చిన ఇవ్వకున్నా నడుస్తుందన్న చర్యకు పూనుకోవడం తప్పుపట్టారు. ఈచర్యను రాష్ట్రవ్యాప్తంగా బిసిసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయన్నారు. కామారెడ్డి చరిత్రలో ఇంతవరకు ఒక్కరెడ్డి, రావు గెలవలేదని 1994నుంచి వరుసగా గెలుస్తున్న బిసి నాయకుడు గంపగోవర్ధన్‌ను తప్పించిన తమవర్గం పాగాకై ప్రయత్నించడాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. ఈసమావేశంలో దండన్ల శ్రీనివాస్, స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్యవికాస రచనలకు సారస్వత పరిషత్తు పెద్దపీట

**ఆచార్య ఎల్లూరి శివారెడ్డి**



పురస్కార గ్రహీతలతో శివారెడ్డి, చెన్నయ్య, రామారావు, సుజాతారెడ్డి

నాంపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త : తెలంగాణ సాహిత్య వికాసానికి దోహదపడే రచనలకు తెలంగాణ సారస్వత పరిషత్తు సముచితస్థానంతో పెద్దపీట వేస్తుందని పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు. సారస్వత పరిషత్తు గత 80ఏళ్లుగా సాహిత్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ 2015లో ఆంధ్ర సారస్వత పరిషత్తును తెలంగాణ సారస్వత పరిషత్తుగా పేరుమార్పు చేసిన తర్వాత సంపూర్ణంగా తెలంగాణ సాంస్కృతిక వికాసానికి అంకితమైందని తెలిపారు. బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో బుధవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన 6గురు ప్రముఖులకు పరిషత్తు తరపున విశిష్ట అతిథులు డా. ముదిగంటి సుజాతారెడ్డి, ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య, కోశాధికారి మంత్రి రామారావు, డా. పి.సుమతీ నరేంద్ర, ఆర్.లక్ష్మీరెడ్డి, డా. సి.వసుంధరారెడ్డి తదితరులతో కలిసి ధర్మనిధి సాహిత్య పురస్కారాలను ప్రదానం చేశారు. సభకు స్వాగతం పలికిని అనంతరం శివారెడ్డి ఎర్రంరెడ్డి రంగనాయకమ్మ సాహితీ పురస్కారం కాసుల ప్రతాపరెడ్డికి; ఆలూరి బైరాగి సాహితీ పురస్కారం సిద్ధార్థకు; ఆచార్య పాకాల యశోదారెడ్డి సాహితీ పురస్కారం డా. తండెల్ల శ్రీదేవిరెడ్డికి; డా. వానమమామలై వరచాచార్య సాహితీ పురస్కారం ఆచార్య ఫణీంద్రకు; డా. చింతపల్లి వసుంధరారెడ్డి జానపద విజ్ఞాన పురస్కారం ఆచార్య పాకనాటి జ్యోతికి ప్రదానం చేశారు. పురస్కారంతోపాటు ఒక్కొక్కరికి 5వేల రూపాయల నగదు, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరించారు.

## కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి : లాస్య నందిత



150వ డివిజన్ చీపురు బస్తీలో పాదయాత్ర నిర్వహిస్తున్న లాస్య నందిత

కంటోన్మెంట్,ఆగస్టు 23 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు, మాజీ కార్పోరేటర్ లాస్య నందిత తెలిపారు. కంటోన్మెంట్ అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థిగా లాస్య నందితకు టికెట్ ఖరారు కావడంతో మొట్ట మొదటి సారిగా బుధ వారం మోండా డివిజన్‌లోని రెజిమెంటల్ బజార్‌లోని చీపురు బస్తీలో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మాజీ కో-అప్షన్ సభ్యుడు నరిసింహా ముదిరాజ్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, డైరెక్టర్ బత్తుల నారాయణ, బిఆర్ఎస్ నాయకులు దాసరి కర్ణకుమార్, నవీన్, అజయ్, అశోక్, ఉమా శంకర్, పెంట శ్రీహరి, శ్రీను, భవానీ పాల్గొన్నారు.

### 'బిసి బంధు' పథకాన్ని ప్రవేశపెట్టి పది లక్షలు ఇవ్వాలి: అంజి

సైఫాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త: బిసి, ఎంబిసి కులాల వారు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం రుణాలను అందించాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజి డిమాండ్ చేశారు. దళిత బంధులాగానే బిసి బంధు పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, ఒక్కొక్కరికి పది లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. తూ తూ మంత్రంలాగా కేవలం 15 కులాల్లో కొంత మందికి ఒక్కొక్క లక్ష రూపాయలు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే కెసిఆర్ బిసిలకు కేవలం 23 అసెంబ్లీ సీట్లు కేటాయించి తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. 54 శాతం జనాభా ఉన్న బిసిలకు జనాభ ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉన్న ఇంజనీరింగ్, ఎంబిఎ, ఎంసిఎ, పిజి కోర్సులు చదివే బిసి విద్యార్థులకు పూర్తి ఫీజులను ప్రభుత్వం మంజూరు చేయాలని బుధవారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు.

## కూకట్‌పల్లిలో బిజెపి శ్రేణుల ముందస్తు అరెస్టు





పోలీస్ స్టేషన్ వద్ద బిజెపి శ్రేణులు

కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్ట్ 23, ప్రభాతవార్త : రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్‌రెడ్డి పిలుపు మేరకు బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్‌రెడ్డి సూచన మేరకు అర్హులకి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని, రేషన్‌కార్డులు, ఫించన్లు, నిరుద్యోగ భృతి, దళితులకు మూడెకరాల భూమిని ఇవ్వాలని బుధవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌ను ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లి బిజెపి ఆఫీస్ నుంచి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడించడానికి బయలుదేరిన బిజెపి రాష్ట్ర జిల్లా నియోజకవర్గ డివిజన్ నాయకులను కూకట్‌పల్లి తాండ్ర పాపారాయుడు చౌరస్తా వద్ద పోలీసులు బిజెపి నాయకులను అడ్డుకుని అరెస్టు చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును కెపిహెచ్‌బి పోలీసులు ముందస్తు హౌస్ అరెస్ట్ చేసి ఇంటిలోనే నిర్బంధించారు. అలాగే బిజెపి నాయకులు అద్వానీ సూర్యారావు, శ్రీకర్ రావు, పట్లోళ్ళ సాయినాథ్‌రెడ్డి తదితరులను అరెస్టు చేసి కెపిహెచ్‌బి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ కెసిఆర్ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తానని చెప్పి తన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా మార్చు కున్నారు తప్పా ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్రంలో ఏమి కూడా నెరవేర్చడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్‌కుమార్ గౌడ్, సురేందర్‌రెడ్డి, బండి సుధా, కల్పన, శ్రీనివాస్‌రెడ్డి, విజయ, ఉషారాణి, శంకర్‌రెడ్డి, మైనార్టీ మోర్చా కరీం, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రధాత కెసిఆర్

**కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్**



చింతల్ ఐడిపిఎల్ చౌరస్తాలో కె.సి.ఆర్‌కు ఘనస్వాగతం పలికేందుకు ఎదురుచూస్తున్న కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, ఆగస్టు 23 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభ్యున్నతికి అహర్నిశలూ కృషిచేసిన ఘనత కేవలం తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు మెదక్‌కు వెళుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని ఐడిపిఎల్ చౌరస్తావద్ద భారీ కార్యకర్తల సమూహాంతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ప్రజలను ఉద్దేశించి వివేకానంద్ మాట్లాడుతూ అనేక ప్రజా సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పథకాలతో ప్రజలకు నిరంతరం సేవచేసే నాయకుడిగా ముఖ్యమంత్రి కె.సి.ఆర్ పేరుతెచ్చుకున్నారన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీముబారఖ్, దళితబంధు వంటి పథకాలతో పేదల గుండెల్లో చిరస్థాయిగా పేరుసాధించారని గుర్తు చేశారు. ఈసందర్భంగా కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్లలో పాటు దుండిగల్ మున్సిపాలిటీ, కొంపల్లి మున్సిపాలిటీ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ల నుండి భారీ ఎత్తున టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ముఖ్యమంత్రి కె.సి.ఆర్‌కు ఘనంగా ప్లకార్డులతో స్వాగతం పలికారు.



ఆలయకమిటి సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న కౌన్సిలర్ శంభీపూర్‌క్రిష్ణ

## పోచమ్మతల్లి ఆలయ నిర్మాణానికి విరాళం

దుండిగల్, ఆగస్టు 23 ప్రభాతవార్త : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 8వ వార్డులోని బి.చంద్రశేఖర్‌రెడ్డినగర్ డాక్టర్‌బస్తీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీపోచమ్మతల్లి ఆలయ నిర్మాణ పనులకు కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ రూ,51వేల రూపాయల విరాళంను ప్రకటించి బుధవారం ఆలయకమిటి సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఆలయాల అభివృద్ధికి తనవంతు సహాకారం ఎల్లప్పుడు అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్లు మహేందర్‌యాదవ్, సాయియాదవ్, భరత్‌కుమార్, మున్సిపల్ వైస్‌ప్రెసిడెంట్ శివయాదవ్, యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, ఆలయకమిటి సభ్యులు లింగంగౌడ్, క్రిష్ణ పాల్గొన్నారు.

## గోషామహల్ ఏసిపికి సన్మానం



అఫ్జల్‌గంజ్, ఆగస్టు23 ప్రభాతవార్త: గోషామహల్ సబ్ డివిజన్ ఏసిపిగా బాధ్యతలు చేపట్టిన వెంకట్‌రెడ్డిని గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈమేరకు గోషామహల్ ఏసిపి వెంకట్‌రెడ్డిని బిఆర్ఎస్ నాయకులు భుబుత్‌సింగ్ రాజ్‌పురోహిత్, ఉదయ్‌సింగ్‌చౌహాన్,కిషోర్‌సింగ్ రాజ్‌పురోహిత్‌లు శాలువ కప్పి సన్మానించారు.

### చంద్రయాన్-3 విజయవంతంపై హర్షం

సైఫాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త: జాబిల్లి రహస్యాలను చేదించేందుకు ఇస్రో ప్రాతిష్టత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 విజయవంతం కావడం పట్ల భారత జాతీయ లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో శాస్త్రవేత్తలకు ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనలు తెలియజేశారు. ఈ విజయం భారతీయ ప్రజలకు గోప్ప గర్వకారణమని ఆయన చెప్పారు.

## సరికొత్త రికార్డు సృష్టించిన భారత్

**నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి**

తార్నాక, ఆగస్టు 23 ప్రభాతవార్త: అంతరిక్ష చరిత్రలో మన భారతదేశం సరికొత్త రికార్డు సృష్టించడం ఎంతో ఆనందంగా ఉందని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె బుధవారం సాయంత్రం మాట్లాడుతూ గొప్ప ఘనత సాధించిన ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలన్నారు. చంద్రుడి దక్షిణ ధృవంపై విజయవంతంగా అడుగుపెట్టిన చంద్రయాణ్ ..3రోవర్ ప్రజ్ఞాన్ విజయంతంగా చంద్రుడిపై ల్యాండ్ అవ్వడం పట్ల మనదేశ ఖ్యాతి మరో సారి శాస్త్రవేత్తలు ప్రపంచానికి చాటారని డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆపరేషన్‌లో ఎంతో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క శాస్త్రవేత్తకు కృతజ్ఞుతలన్నారు.

## రామారావునగర్‌లో ఎస్సీ సెల్ నూతన కమిటీ



యూసుఫ్ గూడ, ఆగష్టు 23, ప్రభాతవార్త : ఎస్సీల సమస్యల కోసం తమవంతు కృషి చేస్తామని వి.రామారావునగర్ బస్తీలో ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. వి.రామారావునగరర్ ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవటం జరిగింది.చైర్మన్‌గా జే.ప్రభాకర్, వైఎస్ చైర్మన్‌గా పి.అభిషేక్, ప్రెసిడెంట్‌గా టి.కరుణాకర్, చీఫ్ వైఎస్ ప్రెసిడెంట్‌గా డి.భిక్షపతి, వైస్ ప్రెసిడెంట్‌గా కే.ప్రకాష్, జనరల్ సెక్రెటరీగీ బి.రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్.సురేష్, ట్రెజరర్‌గా కే.మల్లేష్, జాయింట్ సెక్రెటరీగా డి.కోటేశ్వర్లు ఎన్నుకోవటం జరిగింది.ఈ కార్యక్రమంలో పిఆర్ శివశంకర్, వి.వేణుగోపాల్, బి.లక్ష్మణ్. టి.దయాకర్, ఎస్.మోహన్, జి.అనిల్. కే.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### పోచమ్మ అమ్మ వారి విగ్రహ స్థాపనకు రూ 50వేల ఆర్థిక సహాయం

బేగంపేట ఆగస్టు 23,ప్రభాతవార్త : సాయం చేసే మనసుండాలి గానీ ఎవరైనా ఎక్కడైనా సహాయం చేయవచ్చని నిరూపించారు టీపీసీసీ జనరల్ డాక్టర్ కోట నీలిమా.సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రానున్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు బరిలో నిల్చిన డాక్టర్ కోట నీలిమా ఇటీవలి కాలంలో నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు.బుధవారం బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలో ఉన్న పోచమ్మ తల్లి ఆలయంలో విగ్రహా స్థాపనకు తన వంతు గా రూ 50వేల ఆర్థిక సహాయాన్ని ఆమె మందిర్ కమిటీ ప్రెసిడెంట్ అశోక్ యాదవ్ కు అందజేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయ నిర్మాణంలో తన వంతు సాయం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.ఆలయ కమిటీ ప్రెసిడెంట్ అశోక్ యాదవ్ మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర కల్గి ఉందన్నారు.భక్తులు కోరిన కోరికలు తీర్చే తల్లి పోచమ్మ తల్లి అన్నారు. పోచమ్మ తల్లి ఆశీస్సులు కోట నీలిమ కు ఉండాలని, కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మునీర్ ఖాన్, మహ్మద్ మెయినుద్దీన్ తదితరులు ఉన్నారు.

## రజకార్లను తలపిస్తున్న కెసిఆర్ పాలన

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్**





మాజీఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌ను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

జీడిమెట్ల, ఆగస్టు 23 ప్రభాతవార్త : కెసిఆర్ పాలన రజకార్లను తలపిస్తుందని, ముఖ్యమంత్రి మెదక్ పర్యటన నేపథ్యంలో చేస్తున్న అరెస్ట్‌లే ఇందుకు నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే, భాజపా రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. సూపర్ మాక్స్ కంపెనీ కార్మికులు సిఎం మెదక్ పర్యటను వెళ్తున్న సందర్భంగా దారి మధ్యలో ఆయనకు మెమోరండం ఇచ్చేందుకు సిద్దమయ్యారు. దీంతో పోలీసులు కంపెనీ వద్దకు చేరుకొని 175రోజులుగా చేస్తున్న కార్మికుల దీక్షను భగ్నం చేసి వారిని రోడ్డుపైకి రాకుండా కంపెనీలో నిర్బంధం చేశారు. విషయం తెలుసుకున్న శ్రీశైలంగౌడ్ కార్మికులకు మద్దతుగా అక్కడికి చేరుకున్నారు. అప్రమత్తమైన జీడిమెట్ల పోలీసులు ఆయన్ని అరెస్ట్ చేసి బాచుపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈసందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు సిఎంకు చెప్పుకునేందుకు ప్రయత్నం చేస్తే నిర్బంధం చేయడం ఏమిటని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రి కార్మికులను పట్టించుకోకపోవడతో సిఎంకు మెమోరాండం ఇవ్వాలని అనుకున్నారని తెలిపారు.

## ఎంజేఎఫ్ నూతన కమిటి నియామకం

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 23 ప్రభాతవార్త : మాదిగ జర్నలిస్టుల ఫోరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నూతన కమిటి బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. సూరారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో సీనియర్ నాయకులు డప్పు రామస్వామి, గౌరవ అధ్యక్షులు ముక్కెర్ల లాలయ్య, జిల్లా సమన్వయ బాధ్యులు ఎర్ర యాకయ్య, ఎన్నికల నిర్వాహకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ళ బాబు సమక్షంలో నూతన కమిటిని ప్రకటించారు. అధ్యక్షులుగా పి.గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జోగు వెంకట్, ప్రధాన కార్యదర్శిగా ఎర్రోళ్ళ క్రిష్ణ, ఉపాధ్యక్షులుగా ముత్యపాగ శ్రీశైలం, రాగళ్ళ ఆనంద్, ఎస్.శ్రావణ్, సహాయ కార్యదర్శిగా మారెపల్లి శ్రీను, కోశాధికారిగా డెవిడ్, ప్రచార కార్యదర్శిగా కొలెపాక సాగర్, లీగల్ సెల్ సలహాదారులుగా నరేష్, కమిటి సభ్యులుగా బాలరాజు, దీపులను నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంతో పాటు ఎస్సి రిజర్వేషన్ ఎబిసిడి వర్గీకరణ కోసం జరిగే పోరాటంలో క్రియాశీలక భూమికను పోషించాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించడంతో పాటు దళిత బంధు పథకాన్ని అర్హులైన దళిత జర్నలిస్టులకు అందించేలా చర్యలు తీసుకోవాలని తదితర సమస్యలపై వచ్చే నెల6న నగరంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటి సభ్యులను సత్కరించారు.

## గాంధీనగర్ డివిజన్ బిఆర్ఎస్ డివిజన్ కమిటీ సమావేశం

చిక్కడపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త: కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేయాలని ఆ పార్టీ యువనేత ముఠాజైసింహ పిలుపునిచ్చారు. బుధవారం గాంధీనగర్ డివిజన్ బిఆర్ఎస్ డివిజన్ కమిటీ సమావేశం అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ ముఠాపద్మానరేశ్, నేతలు ముఠానరేశ్, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, గుండు జగదీశ్, పున్న రాజ్‌మోహన్, పున్న సత్యనారాయణ, ఆకుల శ్రీనివాస్, గడ్డమీది శ్రీనివాస్, తుడుం లక్ష్మి, తుడుం రాజేందర్, అరుణశ్రీ, శివకుమారి, శ్రీధర్‌రెడ్డి, సాయిచాణక్యరెడ్డి పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీని పటిష్టపరిచే విధంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అన్నారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్ ప్రతినిత్యం ప్రజల్లో ఉండి సేవలందిస్తున్నారని, నియోజకవర్గంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత ముఠాగోపాల్‌కు దక్కిందని అన్నారు. డివిజన్‌లో 46 బూత్‌లలో విస్తృతంగా ప్రచారాన్ని చేపట్టాలని, ప్రతి లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి ప్రచారం చేయాలని, ప్రతి నాయకుడు, కార్యకర్త ఇంటిపై గులాబీజెండా రెపరెపలాడాలని అన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు ఆంధ్రరాష్ట్ర తొలిముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం



టంగుటూరు ప్రకాశం పంతులు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రకాశం అధ్యయన సంస్థ ప్రతినిధులు, సభ్యులు

రవీంద్రభారతి, ఆగస్టు 23 ప్రభాతవార్త : ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 152వ జయంతిని పురస్కరించుకొని ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర శాసనసభ ఎదురుగా రవీంద్రభారతి కూడలి వద్దనున్న ఆయన విగ్రహానికి పలువురు ప్రముఖులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించి ప్రసంగించారు. నివాళులర్పించి వారిలో సరోజ, కాసు కృష్ణారెడ్డి, ఎన్.రామచంద్రరావు, టంగుటూరి గోపాలకృష్ణ, టి.శ్రీరామ్, సుబ్బారావు, డా. పి.మోహన్ రావు రాధాకృష్ణ, గీతామూర్తి, విజయలక్ష్మి, యాదగిరిరావు, జి.వి.సుబ్బారావు, హనుమంతరావు, పార్టీలకు అతీతంగా ప్రముఖ నాయకులు ఎంతోమంది విచ్చేసి పుష్పాంజలి ఘటించి ప్రసంగిస్తూ ఆంధ్రకేసరి (ఆంధ్ర సింహం) టంగుటూరి ప్రకాశం పంతులు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, జాతీయవాది అని, బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా వివిధ ఉద్యమాలు, నిరసనలు, బహిష్కరణలు, దండిమార్చ్, ఉప్పుసత్యాగ్రహాలలో చురకు పాల్గొని అనేకసార్లు జైలుపాలయ్యాడని వక్తలు అన్నారు. అంతేకాక ప్రకాశం పంతులు గొప్ప సంఘసంస్కర్త, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడారని, వితంతు పునర్వివాహాన్ని ప్రోత్సహించారని, ఎన్నో విద్యాసంస్కరణ తీసుకొచ్చారని, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం, అంటరానితనం నిర్మూలన, సామాజిక సంస్కరణలకు ఆద్యంపోశారని కొనియాడారు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి ఎదురుగా గుండెనుండి ఎదురుతిరిగి ఆంధ్రకేసరిగా పేరుపొందారని, ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా పనిచేశారని గుర్తుచేశారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త: బాచుపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 11కెవి నిజాంపేట, ఎస్ఎంఎస్, ఎస్ఎల్‌జి ఫీడర్ల పరిధిలోని శ్రీనివాసలేక్‌వ్యూ, నూతన పోలీస్‌స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం, బాచుపల్లి గ్రామం, బాచుపల్లి సిగ్నల్ నుండి శిఖరవిల్లాస్ వరకు ప్రధన రహదారి, శ్రీనిధి అపార్ట్‌మెంట్స్, ఎస్‌విఎస్ అబ్జన్, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10గంల నుండి సాయంత్రం 5గంల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. సమస్యను గుర్తించి వినియెగదారులు తమతో సహకరించాల్సిందిగా ఏఈ కోరారు.

## సనత్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వానికి కోట నీలిమ దరఖాస్తు



సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వానికి దరఖాస్తు చేస్తున్న కోట నీలిమ

బేగంపేట ఆగస్టు 23ప్రభాతవార్త : సనత్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరుతూ బుధవారం ఆమె గాంధీ భవన్ లో ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి దరఖాస్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు పార్టీ అవకాశం ఇస్తే మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను ధీటుగా ఎదుర్కొంటానని ధీమా వ్యక్తం చేసారు.గడచిన నాలుగు సంవత్సరాలుగా నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు.తనకు మద్దతుగా నడుస్తున్న ప్రజలకు,పార్టీ కార్యకర్తలు, నాయకులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేసారు.

## గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ అసెంబ్లీ టిక్కెట్‌ను తనకు కేటాయించాలి



మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి బొకె అందచేస్తున్న మాజీ కార్పొరేటర్ పి.మమతసంతోష్‌గుప్త

అఫ్జల్‌గంజ్, ఆగస్టు 23 ప్రభాతవార్త: బిఆర్ఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కెసిఆర్ ఏకంగా 115 అసెంబ్లీ టిక్కెట్లను ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రకటించిన విషయం తెలిసిందే.ఈ మేరకు గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ అసెం బ్లీ టిక్కెట్‌ను తనకు కేటాయించే విధంగా ముఖ్య మంత్రి కెసిఆర్‌కు సిఫారస్సు చేయాలని విన్నవిం చారు. అందుకు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

### మంచినీటి ఎద్దడి శాశ్వత పరిష్కారానికి చర్యలు

చిక్కడపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ నాయకత్వంలో అభివృద్ధి జరుగుతోందని బిఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ అన్నారు. డివిజన్‌లోని గిరినగర్‌లో స్థానిక బస్తీవాసుల కోరికమేరకు ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఆదేశాలకు అనుగుణంగా నూతనంగా ఏర్పాటు చేసిన పవర్‌బోర్‌ను స్థానిక డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేశ్ కుమార్, మాజీ కార్పొరేటర్ ముఠాపద్మానరేశ్‌తో కలిసి ప్రారంభించారు.

## మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను కలిసిన జడ్పిటిసి,ఎంపిపి



**తలకొండపల్లి ఆగస్టు23,ప్రభాతవార్త :** కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల కోసం బుధవారం మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్‌లు కలిసి పుష్పగుచ్ఛ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బిఆర్ఎస్ పార్టీ నేతృత్వంలో కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కృషి చేయాలని మంత్రి కోరినట్లు తెలిపారు.అదే విధంగా నిరుపేదలైన పేద ప్రజలకు గృహలక్ష్మి కింద ఇండ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్,మంత్రి కెటిఆర్ నాయకత్వంలో కల్వకుర్తి అభివృద్ధి మరింత ముందుకు సాగాలని వారు మంత్రిని కోరినట్లు పేర్కొన్నారు.సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న బిఆర్ఎస్ పార్టీ రాబోయే రోజుల్లో హైట్రిక్ విజయం సాధించడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి శ్రీనివాస్ గౌడ్ సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,రాష్ట్ర అవోపా అధ్యక్షుడు మలిపెద్ది శంకర్,ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,నాయకులు బుచ్చిబాబు,గౌడ సంఘం నియోజకవర్గ కన్వీనర్ అశోక్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

**-ఎమ్మార్పిఎస్ నియోజకవర్గం ఇంచార్జీ పెంటనోళ్ల రవి కుమార్**



నర్సప్పగూడలో ఎమ్మార్పిఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్న దృశ్యం

**నందిగామ ఆగస్టు23,ప్రభాతవార్త :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని ,వచ్చే నెలలో చలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పిఎస్,ఎంఎస్పి విశ్వరూప మహాసభ నియోజకవర్గం ఇంచార్జీ పెంటనోళ్ల రవి కుమార్ మాదిగ పిలుపునిచ్చారు.నందిగామ మండలం నర్సప్పగూడలో సోమవారం రాత్రి నందిగామ మండల ఇంచార్జీ కొంగర లక్ష్మయ్య ఆధ్వర్యంలో నర్సప్పగూడలో ఎమ్మార్పిఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో ఎమ్మార్పిఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రాజును ఎన్నుకున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ....రాజకీయ పార్టీలన్ని ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఉపయోగించుకొని మాదిగల ఓట్లు దండుకోవాలని చూస్తున్నాయే తప్పా పార్లమెంట్‌లో బిల్లు పెట్టి సమస్య పరిష్కారం చేయడం లేదన్నారు. అధికారంలోకి వచ్చేంత వరకు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడి తీరా అధికారంలోకి రాగానే వర్గీకరణను విస్మరిస్తున్నారని ఆరోపించారు.ఇక కపట రాజకీయాలు మాదిగల ముందు చెల్లవు అని అన్నారు.ఎస్సీ వర్గీకరణ మాదిగలకు న్యాయం చేయలేక పోయిందని విచారం వెలుబుచ్చారు.ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి ఎమ్మార్పిఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో లక్షలాది మందితో హైదరాబాద్‌లో మాదిగల విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నామని ఈ సభకు జిల్లా నలుమూలల నుండి మాదిగలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## పడకల్ ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



**తలకొండపల్లి ఆగస్టు23,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో ముదిరాజ్ సంఘం గ్రామ కార్యవర్గాన్ని మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు బోల్ల యాదగిరి ముదిరాజ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.గ్రామ కమిటీ అధ్యక్షుడిగా తుమ్మల రామస్వామి ,గౌరవ అధ్యక్షుడిగా రాజమోని జంగయ్య,ఉపాధ్యక్షులుగా రఘు, స్వామి,పద్మ ,రామస్వామి,రాములు, యాదయ్య,జంగయ్య,ప్రధాన కార్యదర్శిగా మద్దూరి మహేష్,కోశాధికారిగా ఆర్.నరసింహ ,సలహాదారులుగా ఆంజనేయులు,కార్యదర్శులుగా మల్లేష్ ,మహేష్,శ్రీశైలంతో పాటు పలువురిని కార్యకర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ..ముదిరాజులు ఐక్యంగా ఉండి ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడి పథకాలను సద్వినియోగం చేసుకుంటూ సొసైటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ముదిరాజ్ సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయానికి లక్ష విరాళం

**- ఆలయ కమిటీకి చెక్కును అందజేసిన వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్, ఆగస్టు 23, (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేలయానికి తన వంతు సహాయం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ బుధవారం రూ. 1లక్ష రూపాయల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... దేవాలయాల నిర్మాణంతో గ్రామాల్లో ఆధ్యాత్మిక చింతన అలవాడుతుందని, ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరమని తద్వార మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. మొగిలిగిద్ద గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయాన్ని పున:నిర్మాణం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని, దేవాలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందించడం ఆనందంగా ఉందని అన్నారు. ఆ భగవంతున్ని ఆశీర్వాదాలు షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, కొందుర్గు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎలికట్ట ఎంపీటీసీ శ్రీశైలం, పర్వతాపూర్ ఎంపీటీసీ మల్లేష్, ఆలయ కమిటీ సభ్యులు అంబటి రాజు, వెంకటేష్‌గుప్త, గుట్ట రాజు, లతీఫ్, మాలిక్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న వీర్లపల్లి శంకర్

# కులవృత్తులను ప్రోత్సహించడమే కెసిఆర్ లక్ష్యం : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**- 294 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ**

**- నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన అభిమానులు కార్యకర్తలు**



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, తదితరులు.

**షాద్‌నగర్, ఆగస్టు 23, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలకు, అన్ని మతాలకు సరియైన న్యాయం చేస్తున్నారని, సబండవర్గాల అభివృద్ధితోనే దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందుతుందని, అందుకు మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో షాద్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 294 మంది లబ్ధిదారులకు విడుదలైన బీసీ బంధు చెక్కులను ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుల వృత్తులను కాపాడి వారికి ఆర్థికంగా చేయూత అందించేందుకే ఈ బీసీకుల వృత్తిదారులకు 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. బ్యాంకుల ద్వారా షూరిటీ, గ్యారెంటీగా ఏమీ లేకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో నేరుగా లబ్ధిదారులకు ఒక లక్ష రూపాయల చెక్కులను పంపిణీ చేయడం చాలా గొప్ప విషయమని ఆయన అన్నారు. అన్ని వర్గాల వారికి న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతోనే నాయి బ్రహ్మణులకు, రజకులకు ఉచిత కరెంటు, గొల్ల కురుమలకు గొర్రెలను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ రాజావరప్రసాద్, జిల్లా జడ్పీ వైస్ ఛైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, ఫరూఖ్‌నగర్ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, ఎంపీపీ ఖాజాఇద్రీస్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నటరాజన్, వివిధ మండలాల జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన మహిళలు

**-వచ్చే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేయాలని పిలుపు**



బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళలతో మాట్లాడుతున్న టిపిసిసి నాయకులు శబాద్ దర్శన్

**మొయినాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** టీపిసిసి రాష్ట్ర నాయకులు శబాద్ దర్శన్ ఆధ్వర్యంలో భారిగా మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు, బుదవారం మొయినాబాద్ మండలంలోని ఎన్కేపల్లి గ్రామంలో గ్రామ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలలో సమావేశం నిర్వహించారు, ఈ కార్యాక్రమానికి ముఖ్య నాయకులు టిపిసిసి రాష్ట్ర నాయకులు శబాద్ దర్శన్ హజరయ్యారు, ఈ సందర్భంగా మొయినాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల నాయకురాలు బి. అరుణ మరియు వారితో పాటు పెద్ద ఎత్తున వంద మంది మహిళలు శబాద్ దర్శన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు, మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరుతు బిఆర్ఎస్ పార్టీలో మహిళలకు ప్రాతీనిద్యానికి ఏమాత్రం చోటులేదని, ముఖ్యమంత్రి కూతురు కవిత కు తప్పా మరే మహిళలకు సరైన గౌరవం లేదన్నారు, ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరిన మహిళలను ఉద్దేశించి శబాద్ దర్శన్ మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేకంగా గుర్తింపు ఇచ్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు, బిఆర్ఎస్ పార్టీ యొక్క ఎమ్మెల్యేల జాబితాలో ముఖ్యమంత్రి కేసిఆర్ మహిళలను అవమానపరిచారని, అసలు బీఆర్ఎస్ పార్టీలకు మహిళలకు చోటేలేకుండా ఉందన్నారు, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని కాంగ్రెస్ పార్టీ, ప్రత్యేకంగా పార్టీలో మహిళలకు స్దానం కల్పింస్తుందన్నారు, ముఖ్యమంత్రి కూతురుకు సకల సౌకర్యాలు కల్పించినంత మాత్రన రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళకు న్యాయం జరిగినట్లు కాదని కేసిఆర్ తెలుసుకోవాలన్నారు, వచ్చే ఎన్నికల్లో చేవేళ్ల అసెంబ్లి ఎన్నికల్లో గెలుపు దిశగా మహిళలు పనిచేయాలని అన్నారు, మహళలు అనుకుంటే రాజ్యాలే కులిపోయాయని, తెలంగాణ రాష్ట్రంలో మద్యం ఏరులైపారుతుందని, మద్యంతో తెలంగాణలో లక్షల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు, వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసిఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి మహిళలే తగిన బుద్ధిచెప్తారన్నారు, మహిళలే కేసిఆర్‌ను ఓడిస్తారన్నారు, ఈ కార్యాక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ చెంద్రారెడ్డి, ఎంపీటీసీల ఫోరమ్ ఉపాధ్యక్షులు పట్నం రాంరెడ్డి, టిపిసిసి ఫిషర్మెన్ జిల్లా అధ్యక్షులు నారయణపురం మహేందర్ ముదిరాజ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బోక్క వెంకట్ రెడ్డి, మండల నాయకులు మర్రి రవిందర్ రెడ్డి, మాజి ఉప సర్పంచ్ కావలి రమేష్, నాయకులు అన్నంత రెడ్డి, బిక్షపతి ముదిరాజ్, శ్రీశైలం, మల్లేష్ తధితరులు పాల్గోన్నారు.

# వ్యవసాయ చట్టాలపై రైతులకు అవగాహన అవసరం

**-జిల్లా లీగల్ సర్వీసేస్ అధికారి,సీనియర్ సివిల్ జడ్జీ ఇందిరా**



అలూరులో నిర్వహించిన వ్యవసాయ చట్టాల అవగాహన సదస్సులో మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా లీగల్ సర్వీసేస్ అధికారి,సీనియర్ సివిల్ జడ్జీ ఇందిరా

**చేవేళ్ల ఆగస్టు 23, ప్రభాతవార్త** వ్యవసాయ చట్టాలపై రైతులకు అవగాహన అవసమని, చట్టాలపై రైతులకు పూర్తిగా అవగాహన కల్పినప్పుడే న్యాయం చేకురుతుందని, రంగారెడ్డి జిల్లా లీగల్ సర్వీసేస్ అధికారి,సీనియర్ సివిల్ జడ్జీ ఇందిరా అన్నారు. బుధవారం చేవేళ్ల మండలం అలూర్ గ్రామంలో వ్యవసాయ చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా లీగల్ సర్వీసేస్ అధికారి,సీనియర్ సివిల్ జడ్జీ ఇందిరా మాట్లాడుతూ రైతులు మోసంకు గురికాకుండా ఉండాలంటే చట్టాలను తెలుసుకోవాలన్నారు. రైతులకు పంటలు పండించడంతో పాటు తమ పంటను కాపాడుకునే హక్కు కూడా ఉంటుందన్నారు. రైతులకు మోలు చేసే అనేక చట్టాలున్నాయని, రైతులు అన్యాయంకు గురైనప్పుడు తమకు గల హక్కులతో పోరాటం చేస్తే న్యాయం చేయడం జరుగుతుందన్నారు. రైతులకు నకిలి విత్తనాలు అందించిన వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేయడంతో పాటు నష్టపరిహారంను కూడ అందించేందుకు వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవేళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి, చేవేళ్ల ఎడిఓ రామాదేవి, చేవేళ్ల ఎఓ తులసీ, ఎఇఓ రాజేశ్వర్‌రెడ్డి, అలూరు సర్పంచ్ విజయలక్ష్మి నర్సింలు, ఎంపిటిసి నరేందర్ తదితరులు పాల్గోన్నారు.

## లబ్ధిదారులకు బిసి బంధు చెక్కులు అందజేత



లబ్దిదారులకు బిసి బంధు పథక చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**యాచారం, ఆగస్టు 23 ప్రభాతవార్త** మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన కొండాపురం శంకరమ్మ, అండెకర్ బన్సీలాల్, జపాలా నర్సింహ, పోలోజు రాఘవేందర్‌లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బిసి బంధు పథక చెక్కులను బుధవారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అందజేశారు. గ్రామ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ రవీందర్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బిలకంటి శేఖర్‌రెడ్డి చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఓరుగంటి రాధిక శేఖర్, బండి ఉమారాణి అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులు చేపట్టాలి: టిఎస్ యుటిఎఫ్




టిఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమ దృశ్యం

**యాచారం, ఆగస్టు 23 ప్రభాతవార్త** టిఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని గునగల్ మోడల్ స్కూల్, బిసి వెల్ఫేర్ గురుకుల పాఠశాల, మాల్, యాచారం, నల్లవెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గాలయ్య మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని అదే విధంగా పెండింగ్‌లో ఉన్న డిఎ, హెల్త్ ప్రాబ్లమ్‌తో బిల్స్ పెట్టుకున్న ఉపాధ్యా యుల బిల్స్, అలాగే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను డిఎస్సీ ద్వారా నింపాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సిని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జగన్నాధం, మండల అధ్యక్ష, కార్యదర్శులు సాలు వాల నర్సింహ, పి. అంజయ్య, మల్లేష్, మోతీలాల్, వెంకటేష్, రమేష్, మహేష్, జగదీష్, సీనియర్ ఉపాధ్యాయులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలకు సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

**కొడంగల్,ఆగష్టు 23ప్రభాతవార్త** కొడంగల్ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలతో తహశీల్దార్ విజయ్‌కుమార్ సమావేశం నిర్వహించారు.త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో బుధవారం బూత్‌లేవల్ అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రక్రియలో నిర్వర్తించాల్సిన విధులకు సంబందించి పలు సూచనలు,సలహాలు చేశారు.కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సురేష్‌కుమార్,ఎన్నికల డీటీ శివకుమార్‌లతో పాటు బీఎల్ఓలు పాల్గొన్నారు.

## వికలాంగులకు దేవుడు సిఎం కెసిఆర్ :ఎమ్మెల్యే



చేవేళ్ల మండల పరిషత్ కార్యాలయంలో పించన్‌లను అందజేస్తున్న చేవేళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవేళ్ల ఆగస్టు 23, ప్రభాతవార్త :** వికలాంగులకు పించన్‌లను పెంచి సిఎం కెసిఆర్ దేవుడుగా మారడని చేవేళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుదవారం చేవేళ్ల మండల పరిషత్ కార్యాలయంలో అసరా పించన్‌లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా చేవేళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ గతంలో వందలల్లో ఉన్న పించన్‌లను వెయిలల్లో పెంచిన ఘనత సిఎం కెసిఆర్‌కు దక్కిందన్నారు. వృద్దులకు ప్రతి నెల క్రమం తప్పకుండా పించన్‌లను అందజేస్తున్నది కేవలం తెలంగాణ ప్రభుత్వమే మాత్రమేనన్నారు. పించన్‌లను అందనంగా వెయ్యి రూపాయలను పెంచామన్నారు. ప్రభుత్వం వికలాంగులను, వృద్దులను అదుకునేందుకు పించన్‌లను పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో చేవేళ్ల జడ్పిటిసి మర్పల్లి మాలతీ, వైస్ ఎంపిపి శివప్రసాద్, సర్పంచ్ మాణిక్యరెడ్డి, అలూరు ఎంపిటిసి నరేందర్, మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, సీనియర్ నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, ఎన్ను జంగారెడ్డి, కవ్వగూడేం నర్సింలు, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నర్సింలు తదితరులు పాల్గోన్నారు.

## సింగరేణి రిటైర్డు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. కొరెముల పంచాయతీ పరిధిలోని సుప్రభాత్ టౌన్‌షిప్‌లో బుధవారం అసోసియేషన్ కార్యవర్గ సమావేశం టి. ఉమాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆళవందార్ వేణుమాధవ్ మాట్లాడుతూ సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు కనీస పెన్షన్ 15 వేల రూపాయలు ఇవ్వాలని, తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలని, నగరంలో వసతి గృహం ఏర్పాటు చేయాలని, బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రిలో కార్మికుల మెడికల్ కార్డు చెల్లుబాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బానయ్య, కోశాధికారి విజయబాబు, బి. బీరయ్య, బి. రామచంద్రారెడ్డి, లక్ష్మినారాయణ, రాజిరెడ్డి, పార్థసారథి పాల్గొన్నారు.




కొరెముల సుప్రభాత్ టౌన్‌షిప్‌లో జరిగిన సింగరేణి రిటైర్డు ఎంప్లాయిస్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న అధ్యక్షుడు టి. ఉమాకర్.

## నేడు, రేపు గురుకుల మహిళ డిగ్రీ కళశాలలో స్పాట్ అడ్మిషన్‌లకు దరఖాస్తు

**-కళశాల ప్రిన్సిపాల్ డా.కె. శ్రీనివాస్ శర్మ**

**మొయినాబాద్ ఆగస్టు 23, ప్రభాతవార్త :** తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళశాలలో డిగ్రీ కోర్సుల్లో మిగిలిన సీట్లను భర్తి చేయడానికి స్పాట్ అడ్మీషన్‌లకు ధరఖాస్తు కోరుతున్నారు, బుదవారం మొయినాబాద్ మండల పరిధిలోని ఎత్బార్‌పల్లి గ్రామ రెవెన్యూలోగల తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళశాలలో మిగిలిన కోర్సులు బి.ఎసీ, ఎంపిఎసీ,ఎం.ఎస్.సి.ఎస్, గ్రూప్‌లు, బీ.కాం, బి.ఎ, ఎచ్ఈపి, తధితర గ్రూపుల్లో సీట్లను భర్తి చేయడానికి గురువారం మరియు శుక్రవారం ఉదయం 9:30 నిమిషాలకు అసక్తి కలిగిన విద్యార్ధులు తల్కోట్ట రెవెన్యూలో గల ఎస్.వి ఇంజనీరింగ్ కళశాలలో స్పాట్ అడ్మీషన్‌లు నిర్వహిస్తున్నట్లు వికారాబాద్ మహిళ డిగ్రీ కళశాల ప్రిన్సిపాల్ డా.కె. శ్రీనివాస్ శర్మ ఓ ప్రకటనలో తెలిపారు, కాగ ఆసక్తి కలిగిన విద్యార్ధులు, వారియొక్క సర్టిఫికెట్‌లు ఎస్.ఎస్.సీ, ఇంటర్, మెమోలు, కుల ధ్రువీకరణ పత్రాలు, 10వ తరగతి బోనాఫైడ్, టీసి, ఆధార్ కార్డు, 5 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో హజరయిన వారికి స్పాట్ అడ్మీషన్‌లు పోందుతారని తెలిపారు, ఈ సందర్బంగా ప్రన్సిపాల్ మాట్లాడుతూ ఆయా కులాల కెటగిరిలో ఖాలీగా ఉన్న సీట్లను భర్తి చేస్తున్నట్లు తెలిపారు, అడ్మీషన్ పోందిన వారికి ఉచ్చితంగా పోషికాహారం, వసతి, పుస్తకాలు, స్టేషనరి, దుస్తులు, గురుకుల సోసైటి సమకురుస్తుందన్నారు, డిగ్రీ పూర్తి అయిన అనంతరం ప్లేస్‌మెంట్ అవకాశాలు కూడ కల్పిస్తున్నట్లు తెలిపారు, ప్రతి పేద విద్యార్ధికి ఇదోక చక్కటి అవకావంగా తీసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు,

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి



విద్యార్థులకు నగదును అందజేస్తున్న బయోస్టేడ్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్

**షాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థానాలకు చేరుకోవాలని బయోస్టేడ్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ గోకుల్ దాస్‌లే తెలిపారు. బుధవారం మండల పరిధిలోని తాళ్లపల్లి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 10మంది విద్యార్థులకు బయోస్టేడ్ కంపెనీ వారు ఒక్కొక్కరికి రూ.2500 చొప్పున నగదును అందజేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులైన వారికి ప్రోత్సహించడం సంతోషంగా ఉందని, విద్యార్థులు 10వ తరగతిలో మంచి మార్కులు సాధించి ఉన్నత చదువులు చదవాలన్నారు. పేద విద్యార్థులను ప్రోత్సహించాలనే సంకల్పంతో దేశవ్యాప్తంగా 4వేల మంది విద్యార్థులకు అందజేస్తున్నామన్నారు. విద్యార్థులు మంచిగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో జనరల్ మేనేజర్ నవీన్ ముద్ర, రీజినల్ మేనేజర్ రంజిత్‌కుమార్, టీఎం విజయ్‌కుమార్, సర్పంచ్ పెంటయ్య, ప్రధానోపాధ్యాయుడు నాగిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

**షాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పెదవేడు సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని పెద్దవేడు గ్రామంలో పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈసందర్బంగా పెద్దవేడు సర్పంచ్ గౌండ్ల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.... పేద ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు కార్పోరేట్ ఆసుపత్రులు పేద ప్రజలకు మెరుగైన వైద్య అందించేందుకు ముందుకు రావాలన్నారు.దాతలు ముందుకు వచ్చి వైద్య సేవలు చేయాలన్నారు.ఇలాంటి అవకాశాలు గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య



అంత్యక్రియల్లో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**శంకర్‌పల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మండలం మోకిల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నయిం తండ్రి మహమద్ హుస్సేన్ అకాల మృతి చెందడంతో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వారి కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు.తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి ఎంపిపి గోవర్ధన్‌రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫరీద్, నాయకులు గోపాల్‌రెడ్డి, మన్నె లింగం తదితరులు పాల్గొన్నారు.

## బిసిలపై సిఎం కెసిఆర్‌కు వివక్ష

**శంకర్‌పల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ బిసి కులాలపై వివక్షత చూపుతున్నారని శంకర్‌పల్లి మండల ముదిరాజ్ సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ప్రధాన చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 60 లక్షల మంది ముదిరాజ్‌లు, గంగపుత్రులు ఉన్నారని, తమ సామాజిక వర్గానికి ఒక్క సీటు కూడా కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముదిరాజ్‌లను రాజకీయంగా ఎదగకుండా అణచివేస్తున్నారని ఆరోపించారు. తమ సామాజిక వర్గం నుంచి పటాన్ నియోజకవర్గంలో నీలం ముదిరాజ్‌కు, సంగారెడ్డిలో పులిమామిడి రాజు ముదిరాజ్‌కు ఎమ్మెల్యే టిక్కెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే బిఆర్ఎస్ పార్టీ తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటుందని అన్నారు. భవిష్యత్తులో ముదిరాజ్‌లు ఉద్యమించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి ముదిరాజ్ సంఘం నాయకులు శ్రీనివాస్, మన్నె వెంకటేశం, మైసయ్య, శ్రీనివాస్, హరీష్, రాఘవేందర్, మహేష్, పాండు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



శంకర్‌పల్లి ప్రధాన చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

## కాంగ్రెస్, బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

**అల్లాదుర్గం, ఆగస్టు23 ప్రభాతవార్త:** జిల్లాకేంద్రమైన మెదక్‌లో సిఎం కేసిఆర్ సభ సందర్భంగా అల్లాదుర్గం మండల కాంగ్రెస్ బిజెపి నాయకులను తెల్లవారుజామున ముందస్తు అరెస్ట్ చేసి శంకరంపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భగా కాంగ్రెస్,బిజెపి నాయకులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి సభ ఉంటే తెల్లవారుజామున కాంగ్రెస్ బిజెపి నాయకులను ముందస్తు అరెస్ట్‌లు చేయడం సరికాదన్నారు. కేసిఆర్‌కి రాబోయే ఎన్నికల్లో ఓటమి భయం చుట్టుకుంది. బిఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం ఖాయని అన్నారు. అందుకే అలాంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ముందస్తు అరెస్ట్ అయినవారిలో బిజెపి నాయకులు కాళ్ల రాములు, కందరి బ్రహ్మం, కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బలరాం, నాయకులు సాయిబాబ, సధానందం పలువురు నాయకులు ఉన్నారు.

## నర్సాపూర్ అసెంబ్లీ స్థానం నుండి రొండ మల్లారెడ్డి పేరు ఖరారు?



సహచరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రొండ మల్లారెడ్డి

**శివ్వంపేట, ఆగస్టు23 ప్రభాతవార్త:** త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గం నుండి కొత్త అభ్యర్థి పేరు ఖరారైనట్లు విశ్వసనీయ సమాచారం. ప్రముఖ వ్యాపారవేత్త, టీపీసీసీ కోఆర్డినేటర్ పూడూరు గ్రామానికి చెందిన డాక్టర్ రొండ మల్లారెడ్డి పేరును అధిష్టాన వర్గం ఖరారు చేసినట్లు సమాచారం. టీపీసీసీ అధినేత రేవంత్‌రెడ్డికి రొండ మల్లారెడ్డి ముఖ్య అనుచరుడిగా పేరు ఉందని పార్టీ వర్గాలు అంటున్నాయి. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అనేక సంవత్సరాలుగా కృషి చేస్తున్న పేరు ప్రఖ్యాతలు రొండ మల్లారెడ్డికి ఉన్నాయని అధిష్టానం వద్ద పేరు కూడా ఉంది. త్వరలో ప్రకటించే జాబితాలో రొండ మల్లారెడ్డి పేరు నేడో, రేపో ప్రకటించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పార్టీకి తాను చేసిన సేవను గుర్తించి అధిష్టాన వర్గం నర్సాపూర్ స్థానాన్ని కేటాయించడం పట్ల రొండ మల్లారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.

## డంప్‌యార్డును తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**కంది, ఆగస్టు 23, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కంది గ్రామంలోని డంప్ యార్డును బుధవారం అదనపు కలెక్టర్ బి చంద్రశేఖర్ తనఖీ చేశారు. ఇండ్ల నుంచి చెత్తను సేకరిస్తున్న తీరును అధికారులను, ప్రజాప్రతినిధులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిఓ మహేందర్‌రెడ్డి, తహసీల్దార్ విజయలక్ష్మి, సర్పంచ్ విమల వీరేశం, పంచాయితీ కార్యదర్శి విద్యాధర్ తదితరులు ఉన్నారు.

## రెడ్డి ఆవేదన సభకు తరలివెళ్లిన రెడ్డి బాంధవులు

**సదాశివపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:** రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయనందుకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని జెఆర్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించే రెడ్డి ఆవేధన సభకు పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల నుంచి రెడ్డి బాంధవులు బుధవారం పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. రెడ్డి ఆవేదన సభకు తరలివెళ్లిన వారిలో రాష్ట్ర ఐక్య వేదిక కార్యదర్శి డోనూరు పాండురంగారెడ్డి, రాష్ట్ర యువత ఉపాధ్యక్షులు జి మనోజ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు పి విష్ణువర్ధన్‌రెడ్డి, రెడ్డి పరివార్ పట్టణ అధ్యక్షులు పి విష్ణువర్ధన్‌రెడ్డి, పట్టణ పెద్దలు సాంబశివారెడ్డి, ఆశిరెడ్డి, కిష్టారెడ్డి, సుభాష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, వీరారెడ్డి, సుధీర్‌రెడ్డి, శివారెడ్డి తదితరులు ఉన్నారు.

## 44వ మారు రక్తదానం చేసిన ఎంఈఓ అంజయ్య

**చౌటకూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త:** రాజస్థాన్ రాష్ట్రంలోని మౌంట్‌అబులో నిర్వహిస్తున్న జాతీయ సదస్సుకు హాజరైన మండ విద్యాధికారి డి అంజయ్య బ్రహ్మకుమారీస్ ప్రకాష్మణి 16వ స్మృతి దినోత్సవాన్ని పురస్కరించుకుని రోటరీ ఇంటర్నేషనల్ గ్లోబల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్, బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో ఎంఈఓ డి అంజయ్య 44వ మారు రక్తదానం చేశారు. 44వ సారి రక్తదానం చేసిన ఎంఈఓ అంజయ్యను అతిథులు ప్రశంసించారు. 18 సంవత్సరాల నుంచి 65 సంవత్సరా వయసు గల వారు రక్తదానం చేయవచ్చుని, మధుమేహం కంట్రోల్‌లో ఉన్న వారు సైతం రక్తదానం చేయవచ్చుని గ్లోబల్ ఆసుపత్రి డైరెక్టర్ సతీస్ గుప్తా పేర్కొన్నారు. రక్తదానం చేసిన ఎంఈఓ డి అంజయ్యకు ప్రశంప పత్రం అందించి అభినందించారు.

## సిద్దివినాయకుడిని దర్శించుకున్న హుజూర్‌నగర్ ఎమ్మెల్యే

-ఆలయంలో ఆర్డీఓ, తహసీల్దార్, ఎంపిడిఓ పూజలు

**న్యాల్‌కల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** మండలంలోని రేజింతల్ గ్రామ శివారులోని (జహీరాబాద్–బీదర్ రోడ్డు పక్కన) శ్రీ సిద్దివినాయక ఆలయాన్ని బుధవారం హుజూర్‌నగర్ ఎమ్మెల్యే సైదిరెడ్డి అధికారులతో చేరుకుని దైవదర్శనం చేసుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి, జహీరాబాద్ ఆర్‌డిఓ వెంకరెడ్డి, మండల ఇంచార్జి తహసీల్దార్ రాజిరెడ్డి, ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి, ఎంపిఓ సురేష్‌లను ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుగా ఆలయం అర్చకులు వినోద్ మహారాజ్ వేద మంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్యే, అధికారులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే, అధికారులకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయంలోని విగ్రహ పరిమాణాం పెరుగుతున్న తీరును ఎమ్మెల్యే, అధికారులు ఆలయ అర్చకులను అడగి తెలుసుకున్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థికి నరేష్ దరఖాస్తు

**ఝరాసంగం, ఆగస్టు 23, ప్రభాతవార్త:** జహీరాబాద్ శాసన సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రానున్న శాసన సభ ఎన్నికల్లో తనకు బీఫారం అందించాలని ఝరాసంగం మండల జడ్పీటిసి సభ్యులు నరేష్ బుధ వారం ధరఖాస్తు చేసుకున్నారు. హైద్రాబాద్‌లోని గాంధీ భవన్‌కు తన అనుచరులతో చేరుకుని పిసిసి ఎన్నికల ఇంచార్జికు నరేష్ తన ధరఖాస్తును అందచేశారు. గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు చురుకుగా పని చేస్తున్నానని, గతంలో గ్రామ సర్పంచ్‌గా, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా, కాంగ్రెస్ సభ్యత్వ కో–ఆర్డినేటర్‌గా పని చేశానని నరేష్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్థానిక అభ్యర్థులకు కాంగ్రెస్ టికెట్ కేటాయించాలని నరేష్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాలయ్య, గొడిగార్‌పల్లి రాజన్న, నవీన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి మజీద్ కమిటీ హాల్ పనులు ప్రారంభం

**నార్సింగి, ఆగస్టు 23, ప్రభాతవార్త :** నార్సింగి మండల కేంద్రంలోని జామియా మస్జీద్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు 10 లక్షల రూపాయల నిధులు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి మంజూరు చేయగా, బుధవారం నిర్మాణ పనులకు నార్సింగి జడ్పీటీసీ కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ ఎర్రం అశోక్‌గుప్తా, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ చాంద్ ఖురేషిల చేతులమీదుగా ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆరన అన్ని కులాల, మతాల వారి అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. నిధులు మంజూరు చేసిన ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కొత్త ప్రభాకర్‌రెడ్డికి ఖచ్చితంగా అత్యధిక మెజారిటీతో గెలిపించుకునే తీరతామన్నారు. ఎంపిటీసీ సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, ప్రధాన కార్యదర్శి అంచనూరి రాజేష్, మాజీ వైస్ ఎంపిపి ఆకు మల్లేశంగౌడ్, నాయకులు శ్రీపతి రవితేజ పాండే, మండల పార్టీ మైనార్టీ అధ్యక్షుడు ఎండి. అబ్దుల్ ఖాదర్, వార్డు సభ్యులు ఎండి ఫరీద్, ఎండి. జమీర్, ఏఎంసి మాజీ డైరెక్టర్ రబ్బానీ, ఎస్ఎంసీ చైర్మెనన బాఖర్, రాజశేఖర్, ఖాసి, గాఫ్ఫార్, యూసుఫ్, ఇమ్రాన్, ముజీబ్, ఏజ్దాని పాల్గొన్నారు.

# సిఎం సభకు తరలిన బిఆర్ఎస్ నాయకులు



ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నారాయణఖేడ్ నుంచి మెదక్ సిఎం సభకు తరలుతున్న నాయకులు



న్యాల్‌కల్ నుంచి మెదక్ సిఎం సభకు తరలివెళుతున్న బిఆర్ఎస్ నేతలు




సదాశివపేట నుంచి మెదక్‌లో సిఎం సభకు తరలుతున్న బిఆర్ఎస్ నాయకులు



ఉమ్మడి పుల్కల్ మండల నుంచి మెదక్ సిఎం సభకు తరలుతున్న బిఆర్ఎస్ నాయకులు

**మనూర్/నారాయణఖేడ్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమన మెదక్ పట్టణంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పాల్గొనే కార్యక్రమానికి నియోజకవర్గ కేంద్రమైన నారాయణఖేడ్, నియోజకవర్గంలోని మనూర్ మండలం నుంచి బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. నారాయణఖేడ్ నుంచి తరలిన వాహనాలను ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి జండా ఊపి కాన్వాయి వాహనాలను ప్రారంభించారు. నారాయణఖేడ్ నుంచి మున్సిపల్ చైర్మన్ రూబిన నజీబ్, జడ్పీటిసి సభ్యులు లక్ష్మీబాయి రవీందర్ నాయక్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పరమేశ్వర్, మార్కెట్ కమిటి చైర్మన్ విజయ బుజ్జి, పట్టణ అధ్యక్షులు బి నగేష్, నాయకులు రమేష్ చౌవాన్, ప్రభాకర్, మనూర్ మండలం నుంచి మండల పార్టీ అధ్యక్షులు విఠల్‌రావు, ఎంపిపి అధ్యక్షులు కొంగరి జయశ్రీమోహన్‌రెడ్డి, సర్పంచ్ పోరం అధ్యక్షులు నాగప్ప మాలి పటేల్, సర్పంచ్‌లు, నాయకులు శివాజీరావు, అనిత సుధాకర్, రాజేందర్‌రావు, సంజీవ్, నర్సింలు, బిరదార్ శివశంకర్, సిహెచ్ సంగమేశ్వర్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు తరలివెళ్లారు.

### న్యాల్‌కల్‌లో..

**న్యాల్‌కల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన మెదక్‌లో బుధవారం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పాల్గొనే బహిరంగ సభకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మున్నూర్ రవీందర్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలివెళ్ళారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో మండలంలోని ముంగి, గంగ్వార్, చాల్కి చౌరస్తాల నుంచి నాయకులు కేసిఆర్‌కు, బిఆర్ఎస్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ తరలివెళ్లారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మాతంశెట్టి రాజ్‌కుమార్, హద్నూర్ సొసైటీ డైరెక్టర్, హద్నూర్ కమిటి అధ్యక్షులు యంఆర్ ప్రవీణ్‌కుమార్, ఆత్మ కమిటి డైరెక్టర్ బడక రాజు, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ఉమేష్, ప్రధాన కార్యదర్శి వసీం, సర్పంచ్‌లు మారుతి, మహిపాల్, మాజీ సర్పంచ్ సంగ్రాం పాటిల్(రాజుపాటిల్), నాయకులు నిరంజన్‌రెడ్డి, షకీల్, సిద్దారెడ్డి, వవినోద్, మాణిక్ తదితరులు ఉన్నారు.

### సదాశివపేటలో..

**సదాశివపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన మెదక్‌లో బుధవారం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పాల్గొనే పభకు సదాశివపేట పట్టణంతో పాటు మండలంలోని 30 గ్రామ పంచాయితీలు, హామ్లేట్ గ్రామాల నుంచి బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. సిఎం కేసిఆర్‌కు, బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ సభకు తరలివెళ్లిన వారిలో సొసైటీ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పాండు నాయక్, ఆత్మ కమిటి డైరెక్టర్ చటు మియా, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అరిఫోద్దిన్, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు సత్యనారాయణ యాదవ్, సుధాకర్, సంతోష్ గౌడ్, సంగమేశ్వర్, నల్లుల కుమార్, శ్రీహరి, నగేష్, దశరథ్, మాణయ్య, శివకుమార్, నర్సింలు, సుభాష్, జానీ మియా, అరిఫోద్దిన్, శ్రీశైలం, శ్రీనివాస్, యాదగౌడ్, భాస్కర్, సుధీర్‌రెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షులు నిజాముద్దీన్ తదితరులు తరలివెళ్లారు.

### పుల్కల్ నుంచి..

**పుల్కల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన మెదక్‌లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పాల్గొన బహిరంగ సభకు ఉమ్మడి పుల్కల్ మండలం నుంచి బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో బుధవారం తరలివెళ్లారు. పుల్కల్, చౌటకూరు మండలాల్లోని ఆయా గ్రామాల నుంచి నాయకులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో, బస్సుల్లో కేసిఆర్‌కు, బిఆర్ఎస్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ తరలివెళ్లారు. సిఎం సభకు తరలివెళ్లిన వారిలో పుల్కల్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విజయ్‌కుమార్, చౌటకూరు మండలం నుంచి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చౌకంపల్లి శివకుమార్, నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు గంగారం, నాయకులు లింగం గౌడ్, ఎంపి ఖాజీం, జాఫర్, అశోక్, కిరన్, ప్రశాంత్ కుమార్ తదితరులు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

### నాగల్‌గిద్దలో..

**నాగల్‌గిద్ద, ఆగస్టు 23, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో బుధవారం నిర్వహించే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పాల్గొనే ప్రగతి నివేదిక మహాసభకు మండల కేంద్రమైన నాగల్‌గిద్దతో పాటు మండలంలోని ఆయా గ్రామాల నుంచి బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో నాయకులు సిఎం కేసిఆర్‌కు, బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ సభకు తరలివెళ్లారు. సిఎం సభకు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మేత్రి పండరి, ఎంపిపి ఉపాధ్యక్షులు పండరి యాదవ్, సర్పంచ్ సురేఖ సంజీవరెడ్డి, ఆత్మ కమిటి డైరెక్టర్ నాగశెట్టి పాటిల్, అంజిరెడ్డి తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు.

### నార్సింగి నుంచి..

**నార్సింగి, ఆగస్టు 23, ప్రభాతవార్త :** నార్సింగి మండల కేంద్రంలో బుధవారం నాడు జడ్పీటీసీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీఎం భారీ బహిరంగ సభకు భారీ సంఖ్యలో టీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు వివిధ వాహనాలలో తరలివెళ్లారు. మండలం నుండి 70 వాహనాలలో వెళ్లారు. ఈసందర్భంగా జడ్పీటీసీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చిన్న జిల్లాలు, చిన్న మండలాలు చేసి పరిపాలన సౌలభ్యం కోసం మెదక్ జిల్లాలో మొదటి సారి సీఎం సభను ఏర్పటు చేసినందుకు మరియు పలు కార్యాలయాలు ప్రారంభోత్సవం చేపట్టిన సీఎం కేసీఆర్‌కి ధన్యావాదాలు తెలిపారు. మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని కంకణం కట్టుకున్న మాప్రజలకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. సీఎం సభకు ఎంపీటీసీలు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్‌మెంబర్లు, సొసైటీ చైర్మెన్‌లు, రైతు సంఘం నాయకులు, మైనార్టీ నాయకులు, డ్వాక్రా గ్రూప్ సభ్యులు తరలివెళ్లారు.

## ప్రశ్నిస్తే పట్టుకెళ్తారా.. అడిగితే అడ్డుకుంటారా

-నియంత పాలనను తలదన్నేలా కేసిఆర్ పాలన

**పాపన్నపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:** గతంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేసిన హామీలను అమలు చేయలేదని ప్రశ్నించడం పాపమా, ఇదెక్కడి న్యాయం, నియంత పాలనను తలదన్నేలా తెలంగాణలో పాలన కొనసాగుతోందని విపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో నిర్వహించే కేసిఆర్ సభలో హామీల విషయమై ప్రశ్నించేందుకు వెళుతున్న కాంగ్రెస్, బిజెపి నాయకులను పోలీసులు అరెస్టు చేసి లక్ష్మీనగర్ ప్రగతి సెంటర్‌లో నిర్బంధించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్‌లు వేరువేరుగా మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా తాను చేసిన హామీలను అమలు చేసిన పాపన పోలేదని కేసిఆర్ తీరును విమర్శించారు. అధికారంలోకి రాగానే నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని, ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయడంతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటు, మెదక్ పట్టణాన్ని సుందర్శంగా తీర్చిదిద్దుతానని, ఘనపూర్ ఆనకట్ట, ఏడుపాయల అభివృద్ధికి 100 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించినా నేటికి నిధులు మంజూరు చేయకపోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. చేసిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తామంటే అర్ధరాత్రి ఇండ్ల నుంచి పట్టుకెళ్లడం ఏమిటని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో పాపన్నపేట ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్, ఏడుపాయల మాజీ చైర్మన్ నర్సింలు, నాయకులు శ్రీకాంతప్ప, శంకర్, గోవింద్ నాయక్, వల్లం దేశి శ్రీనివాస్, ఈశ్వరప్ప, ఇంద్రసేనరెడ్డి, రవీందర్ సేట్, నాని, బిజెపి నాయకులు విజయ్, మధు, సుధాకర్‌రెడ్డి, ప్రసాద్, సంతోష్ చారి, నరేష్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## హద్నూర్ మాజీ సొసైటీ డైరెక్టర్ మృతి

**న్యాల్‌కల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** మండలంలోని హద్నూర్ సొసైటీ మాజీ డైరెక్టర్ మంగలి అంజయ్య తిరిగిరాని లోకాలకు చేరిపోయారు. అనారోగ్యంతో అవస్థలు పడుతున్న అంజయ్యను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ బుధవారం ఉదయం 1 గంట ప్రాంతంలో కానరాని లోకానికి చేరిపోయినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అంజయ్య మృతదేహానికి హద్నూర్ సొసైటీ మాజీ చైర్మన్ యంఆర్ బస్వరాజ్, గ్రామ నాయకులు దర్శించుకుని నివాళులు అర్పించారు. సాయంత్రం గ్రామంలో జరిగిన అంతక్రియాల్లో బంధువులు, కటుంబ సభ్యులు, సన్నిహితులు కన్నీటి వీడ్కోలు పలికారు.

## మండల వాసి స్టేషన్ ఫైర్ ఆఫీసర్‌గా ఎంపిక

**చిన్నశంకరంపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:** పేదరికంలో పుట్టినప్పటికి ఇష్టపడి చదివి ఎదైనా సాధించవచ్చని నిరూపించాడు ఆ యువకుడు. చిన్నశంకరంపేట మండల పరిధిలోని ఎస్.కొండాపూర్‌కు చెందిన శ్యాం,పుష్పలత దంపతులు వ్యవసాయం చేసుకుంటూ తన కుమారుడు ప్రశాంత్‌ను చదివించారు. పది వరకు మెదక్‌లోని ఓ ప్రవేటు పాఠశాలలో, ఇంటర్ భాగ్యనగరంలో చదివించారు. ఎంసెట్‌ను జగిత్యాల జిల్లా కొండగట్టులోని ఓ ప్రవేటు కళాశాలలో ఉచితంగా బీటెక్ మెకానిక్ విభాగంలో డిగ్రీని పూర్తి చేశాడు. చిన్నప్పటికి నుండి చదువులో చురుకుగా ఉండటంతో తల్లితండ్రులు ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నించమని, అప్పోసోప్పో చేసి డబ్బులను పంపిస్తామని వారు తమ కుమారునికి తెలిపారు. యూపీఎస్సీ లక్ష్యంగా భాగ్యనగరంలో ఉంటూ కోచింగ్ సెంటర్‌లో చేరాడు. సోంతంగా నోట్స్‌ను రాసుకొని పోటీ పరీక్షలకు సన్నద్దమయ్యారు. గత కొన్ని రోజుల క్రితం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పోలీలు ఉద్యోగాల నోటిఫికేషన్‌లో దరఖాస్తు చేసుకున్నాడు ప్రశాంత్. ఇటీవల విడుదలైన ఫలితాలలో ఒపెన్ క్యాటగిరిలో 255 మార్కులు సాధించి స్టెషన్ ఫైర్ ఆఫీసర్‌గా ఎంపిక అయ్యాడు. పేద కుటుంబంలో పుట్టిన తనకు తల్లితండ్రుల కష్టం తెలిసిన వాడినని, సివిల్స్ లక్ష్యంగా సన్నద్దం అవుతున్నట్లు ప్రశాంత్ తెలిపారు. పుట్టిన ఊరు,తల్లితండ్రులకు ఎదైనా సాధించాలనే తపనతో రాత్రి,పగలు కష్టపడి చదివానని, లక్ష్యం నిర్ణయించుకుంటే సాధించే వరకు యువత పోరాడాలని ఆయన సూచించారు.

## బిఆర్ఎస్ నియంత పాలనకు చరమగీతం పాడుదాం

-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి

**రామచంద్రాపుం, ఆగస్టు 23, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నియంత పాలనను చరమగీతం పాడాల్సిన అవసరం ప్రతి తెలంగాణ బిడ్డపై ఉందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి గోదావరి అంజిరెడ్డి హెచ్చరించారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా చేసేందుకు 300 మంది పార్టీ నాయకులతో కలిసి వెళుతుండగా పోలీసులు అరెస్టు చేయడం పట్ల గోదావరి మండిపడ్డారు. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ గతంలో చేసిన హామీలను అమలు చేయాలని నిలదీయడం తప్పా అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు తగు బుద్ది చెప్పడం తథ్యమని గోదావరి అంజిరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు అంజిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, ప్రవీణ్‌యాదవ్, పూర్ణిమ, గీత, బసవమ్మ, రజిని శరత్, పెంటారెడ్డి, కృష్ణారెడ్డి, నాగిరెడ్డి, సత్యనారాయణ, యాదిరెడ్డి, మురళీధర్‌రెడ్డి, కటిక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం

**నర్సాపూర్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన మెదక్‌లో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభ నేపధ్యంలో నర్సాపూర్ పట్టణం మీదుగా వెళ్తున్న సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునితారెడ్డిలతో పాటు బిఆర్ఎస్ నాయకులు కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికారు. సీఎం కేసీఆర్ నర్సాపూర్ చౌరస్తాలోకి కాన్వాయ్ రాగానే పెద్ద ఎత్తున కేసీఆర్ జిందాబాద్ అంటూ పూల వర్షం కురిపించారు. ఈ కాన్వాయ్‌లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా చైర్‌పర్సన్ సునితారెడ్డిలను ఎక్కించుకోని మెదక్ బహిరంగ సభకు బయలు దెరివెళ్లారు. మెదక్‌లో జరిగే బహిరంగ సభకు వెళ్తున్న సీఎం కేసీఆర్ నర్సాపూర్‌లో కొద్దిసేపు ఆగుతాడని బిఆర్ఎస్ నాయకులకు సీఎం కేసీఆర్ ఆగకపోడంతో స్థానిక నాయకులు నిరాశ చెందారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కో–ఆప్షన్ సభ్యుడు మన్సూర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, లకావత్ రమేష్ నాయక్, పైడి శ్రీధర్‌గుప్తా, మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమొద్దిన్, పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోవ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు పంబల బిక్షపతి, స్థానిక నాయకులు తదితరులున్నారు.

## అఖిలపక్షం నాయకుల ముందస్తు అరెస్టు

**నర్సాపూర్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన మెదక్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బుధవారం బహిరంగ సభ నిర్వహిస్తున్న నేపధ్యంలో సీఎం కేసీఆర్‌ను అడ్డుకునేందుకు ప్రయత్నాలు జరుపుతున్న కాంగ్రెస్,బిజెపి ఇతర పార్టీలనాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. మెదక్‌లో నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్ బహిరంగ సభలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తగా పోలీసులు కాంగ్రెస్,బిజెపి నాయకులను మంగళవారం అర్ధరాత్రి అరెస్టు చేశారు. ఈ అఖిలపక్ష నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం సోంత పూచికత్తుతో వారిని విడిచిపెట్టారు. అరెస్టు అయిన వారిలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళియాదవ్, కాంగ్రెస్ పీసీసీ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్‌గుప్తా, రాజేందర్, మల్లేషం, అశోక్, సురేష్‌నాయక్, అల్లసాని సురేష్,రెడ్డిపల్లి అశోక్‌గౌడ్,ఆంజనేయుల గౌడ్,ప్రేమ్‌కుమార్, ఉదయ్, శ్రీశైలం యాదవ్ తదితరులున్నారు.

### చిన్నశంకరంపేటలో..

**చిన్నశంకరంపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:** మెదక్‌లో జరిగే ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు వెళ్లకుండా కాంగ్రెస్,భాజాపా నాయకులను చిన్నశంకరంపేట పోలీసులు బుధవారం ఉదయం ముందస్తు అరెస్టు చేశారు. అలాగే చిన్నశంకంపేట సర్పంచి రాజిరెడ్డిని కూడ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా పట్టణ సర్పంచి రాజిరెడ్డి మట్లాడుతూ మేము బిఆర్ఎస్ పార్టీ వారిమే అని, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి కలిసి తమను అరెస్టు చేయించడం సిగ్గుచేటన్నారు. పద్మాదేవేందర్‌రెడ్డిని నియోజకవర్గ ప్రజలు రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించినప్పటికి జిల్లా ప్రజలకు అభివృద్ధి చేసింది ఏమి లేదన్నారు. మెదక్ ఎమ్మెల్యే అభ్యర్థిని ముఖ్యమంత్రి కేసీఆర్ మార్చకపోతే అంతే పెద్ద ఎత్తున ఓడించి తిరుతామని తెలిపారు. ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిని ప్రజలు గ్రహించారని, అభివృద్ధి పేరుతో కోట్ల రుపాయల ఆస్తులను పెంచుకున్నారని, జిల్లా ప్రజలకు ఎమి చేశారో చెప్పాలన్నారు. జిల్లాలలో ముఖ్యమంత్రి పర్యటన ఉండగా,రోడ్ల అభివృద్ధి పనులు నిమిషాలలో పూర్తి చేయించారని, గత తొమ్మిది సంవత్సరాలుగా నిద్రమత్తులో ఉన్నారా అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సోంత పార్టీ నాయకులను కక్షపూరితంగా అరెస్టు చేయించిన ఘనత పద్మాదేవేందర్‌రెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు.

## సీఎం సభకు తరలివెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

**నర్సాపూర్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన మెదక్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు నర్సాపూర్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ శ్రేణులు బారిగా తరలివెళ్లారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తు వారికి కేటాయించిన వాహనాలలో తరళివెళ్లారు. హత్నూర మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు లకావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆ గ్రామం నుండి పెద్ద ఎత్తున ప్రజలు,కార్యకర్తలు భారీ సంఖ్యలో తరళివెళ్లారు. ఈ కార్యక్రమానికి తరలివెళ్లిన వారిలో నాయకులు అంబర్‌సింగ్, సురేష్‌నాయక్,శివాజీనాయక్,రాము నాయక్ తదితరులున్నారు.

## నార్సింగి మజీద్ కమిటీ హాలపనులు ప్రారంభం

**నార్సింగి, ఆగస్టు 23, ప్రభాతవార్త :**

నార్సింగి మండల కేంద్రంలోని జామియా మస్జీద్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు 10 లక్షల రూపాయల నిధులు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి మంజూరు చేయగా, బుధవారం నిర్మాణ పనులకు నార్సింగి జడ్పీటీసీ కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ ఎర్రం అశోక్‌గుప్తా, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ చాంద్ ఖురేషిల చేతులమీదుగా ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆరన అన్ని కులాల, మతాల వారి అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. నిధులు మంజూరు చేసిన ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కొత్త ప్రభాకర్‌రెడ్డికి ఖచ్చితంగా అత్యధిక మెజారిటీతో గెలిపించుకునే తీరతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, ప్రధాన కార్యదర్శి అంచనూరి రాజేష్, మాజీ వైస్ ఎంపిపి ఆకు మల్లేశం గౌడ్, నాయకులు శ్రీపతి రవితేజ పాండే, మండల పార్టీ మైనార్టీ అధ్యక్షుడు ఎండి. అబ్దుల్ ఖాదర్, వార్డు సభ్యులు ఎండి ఫరీద్, ఎండి. జమీర్, ఏఎంసి మాజీ డైరెక్టర్ రబ్బానీ, ఎస్ఎంసీ చైర్మెనన బాఖర్, రాజశేఖర్, ఖాసి, గాఫ్ఫార్, యూసుఫ్, ఇమ్రాన్, ముజీబ్, ఏజ్దాని తదితరులు పాల్గొన్నారు.

## ధర్నా నిర్వహిస్తే అరెస్టు చేస్తారా

-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సుధీర్‌కుమార్

**జహీరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుఉ నరేందర్‌రెడ్డిల పిలుపు మేరకు బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించేందుకు వెళుతున్న తమను అరెస్టు చేయడం ఏమిటని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చింతల్‌ఘట్ సుధీర్‌కుమార్ విచారం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని, గతంలో చేసిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేయడం నేరమా అని సుధీర్‌కుమార్ ప్రశ్నించారు. ప్రజల హక్కులను కాలరాస్తూ సిఎం కేసిఆర్ నియంత పాలన సాగించడం సరికాదని హెచ్చరించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో బిజెపి నాయకులు కిష్టన్న, మాణిక్‌రెడ్డి, కిష్టరెడ్డి, మధుకర్, సంపత్, వినయ్ ఉన్నారు.

## వనదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

**పాపన్నపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయాన్ని బుధవారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులను ఆలయ కమిటి అధ్యక్షులు బాలగౌడ్, ఆలయ ఇఓ సార శ్రీనివాస్ నేతృత్వంలో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ గర్భగుడిలో ఎమ్మెల్యే దంపతులు ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు (అమ్మవారికి కుంకుమార్చన, విశేష పూజలు) నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఎమ్మెల్యే పద్మారెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ ఎం దేవేందర్‌రెడ్డిలను ఆలయ మర్యాదలతో శాలువా, పూలమాలలతో ఆలయ చైర్మన్ సాతెల్లి బాలగౌడ్ సన్మానించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**చిన్నశంకరంపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ద్విచక్రవాహనం–టిప్పర్ లారీ ఢీ కోన్న సంఘటనలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధి కొర్విపల్లి శివారులో బుధవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ నారాయణ తెలిపిన వివరాల ప్రకారం..... కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట పట్టణానికి చెందిన సిద్దిరాములు(45), మెదక్‌లో నుండి చేగుంట వైపునకు తన ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో కొర్విపల్లి శివారు వద్దకు రాగానే తన ద్విచక్రవాహనం అదుపుతప్పి చేగుంట నుండి మెదక్ వైపునకు వెళ్తున్న టిప్పర్ లారీని బలం ఢీ కోట్టడంతో సిద్దిరాంలుకు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ మెదక్ జిల్లా పర్యటన సందర్భంగా చిన్నశంకరంపేట మండల కాంగ్రెస్ నాయకులను బుధవారం ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బందించడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ మండలాధ్యక్షుడు పోతరాజు రమణ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా ఆపహాస్యం చేస్తుందన్నారు. త్వరలో బిఆర్ఎస్ పాలనకు ప్రజలకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## రెండో ఎఎన్ఎంలను వెంటనే క్రమబద్దీకరణ చేయాలి

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** రెండో ఎఎన్ఎంల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వీడనాడాలని ఏఐటీయూసి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రెండో ఎఎన్ఎంలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారంతో 8వ రోజుకూ చేరుకుంది. ఈ సందర్భంగా ఎఎన్ఎంలు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఎఎన్ఎంలు చేపట్టిన నిరవధిక సమ్మెకు అయన సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కరోనా కష్టకాలంలో వైద్య సేవలు అందించిన రెండో ఎఎన్ఎంల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. 16 యేండ్లుగా వారితో వైద్య సేవలు చేయించుకొని నేడు మొండి చెయ్యి చూపడానికి ప్రయత్నిస్తే సహించేది లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రెండో ఎఎన్ఎంలను క్రమబదీకరణ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని లేనియెడల అందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసి జిల్లా ఉపాధ్యక్షులు బెక కంటి సంపత్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మిట్టపల్లి సుధాకర్, రెండో ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు. కాగా రెండో ఎఎన్ఎంలను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి డిమాండ్ చేశారు.